17వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం | శ్రీ సత్యసాయి

శుక్రవారం | 26 ఏప్రిల్ 2024 | పేజీలు 11


రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు జగన్ బాధితులే

### రాష్ట్ర, ప్రజల భవిష్యత్తు కోసం

# ఎన్డీఏ కూటమికి అవకాశం ఇవ్వాలి

**ప్రజలకు ఈ ఎన్నికలు చారిత్రక అవసరం**

**ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్**



**కదిరి, మేజర్ న్యూస్ :** జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా గత నాలుగు సంవత్సరాల పది నెలల కాలంలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలంతా జగన్మోహన్ రెడ్డి బాధితులేనని విమర్శిం చారు. గురువారం స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట నామినేషన్ అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ మీడియాతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కాపాడు కోవాలంటే ప్రజలు ఎన్డీఏ కూట మికి అవకాశం ఇవ్వాలని కోరారు. మాస్క్ అడిగినందుకు దళిత డాక్టర్ సుధాకర్ ను చిత్ర హింసలకు గురి చేసి పిచ్చోన్ని చేసి చంపేశారన్నారు. మద్యం రేట్లను ప్రశ్నించినందుకు యువ కుడ్ని హత్య చేశారని, సొంత బాబాయిని హత్య చేసిన వారే రాష్ట్రాన్ని రాజ్యమేలుతున్నారని ఆరోపిం చారు. జగన్ ఆలోచన విధానాన్ని సభ్య సమా జం అర్థం చేసుకోవా లన్నారు. ఈ ఎన్నిక అనేది ప్రజలకు చారి త్రకమైన అవసర మన్నారు. వారంలో సిపిఎస్ రద్దు చేస్తామని

మిగతా 3లో



### విజయోత్సవ ర్యాలీని

# తలపించిన వైఎస్సార్

**కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వైవిఆర్ నామినేషన్ కార్యక్రమం**

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణం మస్తానయ్య స్వామి దర్గా నుండి బీరప్ప గుడి సర్కిల్ మీదుగా ప్రారంభమైన నామినేషన్ ఆర్డీఓ ఆఫీస్ వరకు వేలాదిమంది కార్యకర్తలు నడుమా ఈ ర్యాలీ కార్యక్రమం కొనసాగింది. గుంతకల్లు నియోజకవర్గం నలుమూలల నుండి వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తల మధ్య ఎర్రటి ఎండను సైతం లెక్కచేయకుండా దాదాపుగా 4 గంటల పాటు ఈ యొక్క ర్యాలీలో అడుగడుగునా గుంతకల్లు నియోజకవర్గం ప్రజలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నియోజకవర్గంలోని అక్క చెల్లెమ్మలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న వై వెంకటరామిరెడ్డికు బ్రహ్మరథం పట్టారు.



### దౌర్జన్యానికి కేరాఫ్ అడ్రస్

# తోపుదుర్తి కుటుంబం

రాప్తాడులో అభివృద్ధి మరచిన ఆ కుటుంబాన్ని తరిమికొడదాం

**అర మీసం తీయించుకునేందుకు బ్లేడ్ సిద్ధంగా ఉంచుకో ప్రకాష్ రెడ్డి**

**రాప్తాడు సాక్షిగా ఇదే నా హామీ అన్న.. మాజీ మంత్రి పరిటాల సునీత**

**అట్టహాసంగా పరిటాల సునీత నామినేషన్**

**పసుపు మయంగా మారిన రాప్తాడు రహదారులు**



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్**

ఎవరి ఆస్తులు ఎవరు పంచుతారో జూన్ 4వ తేదీన తెలుస్తుందని ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డికి మాజీ మంత్రి పరిటాల సునీత స్ట్రాంగ్ వార్నింగ్ఇచ్చారు. మాజీ మంత్రి పరిటాల సునీత నామినేషన్ ప్రక్రియ వేలాది మంది జన సందోహం మధ్య సాగింది. పరిటాల సునీత తన స్వగ్రామం రామగిరి మండలం వెంకటాపురంలో పరిటాల శ్రీరామ్, ఇతర కుటుంబ సభ్యులు, టీడీపీ శ్రేణుల తో కలసి ఎల్లమ్మ అమ్మవారి ఆలయంలో,పరిటాల ఘాట్ వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అక్కడి నుంచి ర్యాలీగా బయలుదేరారు. వేలాది మంది టిడిపి శ్రేణుల మధ్య రామగిరి, ఎన్ఎస్ గేట్, మరూరు టోల్ గేట్ మీదుగా రాప్తాడు వరకు ఈ ప్రదర్శన సాగింది. బెంగళూరు జాతీయ రహదారి మొత్తం పసుపు మయంగా మారింది.

02

# స్వర్ణాంధ్ర సాకారం చంద్రబాబుతోనే సాధ్యం

**గుంతకల్లు నియోజక వర్గం అసెంబ్లీ ఎన్డీయే అభ్యర్థి గుమ్మనూరు జయరాం**



08



### మున్సిపల్ చైర్మన్‌కు కుర్చీ కూడా

# లేకుండా చేసినా పట్టించుకోలేదు

**కార్యకర్తలను కంటికి రెప్పలాగా కాపాడుకుంటా..**

**కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు**



**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న వాల్మీకి అని చెప్పుకుని ఓటు అడుగుతున్న రంగయ్య ఇక్కడ ఒక వాల్మీకి మున్సిపల్ చైర్మన్ అయితే కనీసం కుర్చీ కూడా లేకుండా చేసిన మంత్రి ఉషాశ్రీ చరణ్ తో కానీ, వాళ్ళ ముఖ్యమంత్రితో కానీ మాట్లాడలేదంటే వాల్మీకులు అని చెప్పి ఓటు అడగడం దారుణమని కళ్యాణదుర్గం బీజేపీ, జనసేన పార్టీలు బలపరిచిన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు ఏద్దేవా చేశారు. కళ్యాణదుర్గం

మిగతా 3లో




### జన ప్రభంజనం నడుమ

# ఉషశ్రీ నామినేషన్

**అట్టహాసంగా జాతరను తలపించేలా పెనుకొండ కోటలో అడుగడుగునా జననీరాజనం**

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్సిపి పెనుకొండ నియోజకవర్గ అభ్యర్థి ఉషశ్రీ చరణ్ నామినేషన్ వేలాది మంది కార్యకర్తల నడుమ గురువారం నాడు అట్టహాసంగా సాగింది. రెండో సెట్ నామినేషన్ ను ఆమె దాఖలు చేశారు ముందుగా పెనుకొండ కోట ఊరి వాకిలి ఆంజనేయస్వామి గుడిలో పూజ చేయించి అనంతరం బాబాయ్ స్వామి దర్గాకు చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం చర్చిలో ప్రార్థనలు పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి ర్యాలీకి తరలి వెళ్లారు. పట్టణంలోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం నుంచి ప్రధాన

మిగతా 4లో



### అట్టహాసంగా

# మెట్టు గోవిందరెడ్డి నామినేషన్

**బిటిపికి నీళ్లు తేకపోతే నేను రాజకీయ సన్యాసం తీసుకుంటా..మెట్టు గోవిందరెడ్డి**

**రాయదుర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా.. వైసిపి అభ్యర్థి మెట్టు**

**జగన్ ఆశీస్సులతో త్వరలో దుర్గం అభివృద్ధి..**

**ఎంపీ అభ్యర్థి శంకర నారాయణ**

**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** రాయదుర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి అట్టహాసంగా నామినేషన్ వేశారు. బళ్లారి రోడ్ జమ్మి మాంకాలమ్మ ఆలయంలో మెట్టు గోవింద్ రెడ్డి కుటుంబ సభ్యులు, అనంతపురం పార్లమెంట్ సభ్యులు శంకర్ నారాయణ, జిల్లా అధ్యక్షులు పైల నరసింహయ్య, పామిడి వీరాంజనేయులు, గౌని ఉపేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్

మిగతా 4లో



**నామినేషన్ దాఖలు చేసిన వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్ అహమ్మద్**

### పోటెత్తిన

# జనాభిమానం..

- **నామినేషన్ మహోత్సవ ర్యాలీకి అశేషంగా తరలి వచ్చిన అభిమానులు వైసిపి నాయకులు**
- **కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బైరెడ్డి సిద్దార్థ రెడ్డి**

**కదిరి, మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికలలో భాగంగా కదిరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా బిఎస్ మక్బుల్ అహ్మద్ నామినేషన్ గురువారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో దాఖలు చేశారు. నామినేషన్ దాఖలు కార్యక్ర మంలో భాగంగా కదిరి పట్టణంలోని నానా దర్గాలో ప్రార్థనలు నిర్వహించిన అనం తరం అక్కడి నుండి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్ అహ్మద్ ర్యాలీని కొనసాగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వైఎస్ఆర్సిపి యువజన విభాగం

మిగతా 4లో

## గుమ్మనూరు జయరాం ఆధ్వర్యంలో వైసీపీ నుండి టిడిపిలోకి భారీ చేరికలు



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్** : గుంతకల్లు నియోజకవర్గం పామిడి మండలం దేవరపల్లి గ్రామంలో గుంతకల్లు నియోజకవర్గం ఎన్డీఏ కూటమి అభ్యర్థి గుమ్మనూరు జయరాం ఆధ్వర్యంలో వైసీపీ నుంచి టిడిపిలోకి దాదాపుగా 150 కుటుంబాలు చేరడం జరిగింది. పార్టీలో చేరిన వారికి గుమ్మనూరు జయరాం పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పాలనలో ప్రజలు చాలా విసిగిపోయారని తమకు కూడా ఎటువంటి న్యాయము జరగలేదని పార్టీ కోసం ఎంతో కష్టపడి పనిచేసిన కూడా స్థానిక ఎమ్మెల్యే గుర్తించలేదని ఆవేదనతోనే గుమ్మనూరు జయరాం నాయకత్వం నచ్చి తెలుగుదేశం లో చేరుతున్నామని తెలియజేశారు. గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ పార్టీ లో చేరిన వారికి అలాగే మన పార్టీ లో ఉన్న వారికి ఎప్పుడు కూడా మీ కుటుంబసభ్యుడిగా ఉండి మీ అందర్నీ కాపాడుకుంటానని కచ్చితంగా అందరూ సైకిల్ గుర్తు కు ఓటు వేసి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయాలని అలాగే ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను ఆశీర్వదించాలని గ్రామస్తులను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పామిడి పట్టణ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

## ఎన్నికల నామినేషన్ సజావుగా జరిగింది : కళ్యాణదుర్గం డిఎస్పి

**ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగలేదు**

**పోలీస్ నిబంధనలు అన్ని పార్టీల రాజకీయ నాయకులు పాటించారు**

**మీడియా మిత్రులకు, ప్రజలకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపిన కళ్యాణదుర్గం డిఎస్పి**



**రాయదుర్గం, మేజర్ న్యూస్** : ఎన్నికల నామినేషన్ రాయదుర్గం పట్టణంలో సజావుగా జరిగాయని కళ్యాణదుర్గం డిఎస్పి తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రాయదుర్గం పోలీస్ సర్కిల్ బృందం గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి ప్రజలకు, పార్టీ నాయకులకు నామినేషన్ వేయడానికి అన్ని ఏర్పాట్లు చేసి సజావుగా నామినేషన్ చేసేందుకు రాయదుర్గం పోలీస్ బృందం దృఢంగా పనిచేస్తుందని కళ్యాణ్ దుర్గం డిఎస్పి అన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో డిఎస్పి మాట్లాడుతూ రాయదుర్గం కళ్యాణదుర్గం నియోజకవర్గంలో పార్టీ నాయకులు, ప్రజలు, మీడియా మిత్రులు పోలీస్ నిబంధనలను పాటించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సజావుగా నామినేషన్ దాఖలు చేయడానికి సహకరించారని రాయదుర్గం మీడియా మిత్రులకు దేశ కృతజ్ఞతలు తెలిపారు. నామినేషన్ చివరి రోజు కావడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రాయదుర్గం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, ప్రసాద్ బాబు ఐదు మండలాల సర్కిల్ ఇన్స్పెక్టర్లు వారి పోలీస్ బృందం గట్టి బందోబస్తు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

## బెలుగుప్పలో చలివేంద్రం ఏర్పాటు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్** : మండలంలోని పంచాయతీ కార్యాలయం దగ్గర చలివేంద్రం ఏర్పాటు చేయడమైనది. ఎండలు అధికంగా ఉండడంతో ప్రజలు, ప్రయాణికులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో సర్పంచ్ సాలిబాయి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం ముందర చలివేంద్రం ఏర్పాటు చేయడమైనది. చలివేంద్రం ఏర్పాటు చేయడంతో ప్రజలు సంతోషం వ్యక్తపరిచారు.

## సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీడీవో



**బెలుగుప్ప, మేజర్ న్యూస్** : బెలుగుప్ప మండల పరిధిలోని గంగవరం, హానిమిరెడ్డి పల్లి, అంకం పల్లి, కాలువ పల్లి, దుద్దే కుంట, రామ సాగరం మరియు తగ్గు పర్తి గ్రామలలో సచివాలయాలను గురువారం ఎంపీడీవో, ఈఓఆర్డి అకస్మిక తనిఖీలు చేశారు. సచివాలయంలో సిబ్బంది హాజరు పుస్తకమును ఆధారము చేసుకొని వారి హాజరు వివరములు తెలుసుకుని తదనంతరం గ్రామ సచివాలయం మరియు వార్డు సచివాలయంల శాఖకు సంబంధించిన వివరములను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లడుతూ సచివాలయ సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని, ఎట్టి పరిస్థితుల్లో అనధికారిక ఆబ్సెంట్ కాకూడదని, ప్రజలకు మరింత అందుబాటులో ఉండి, వారికి సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్బరాజు, ఈఓఆర్డి మాధవరెడ్డి, పంచాయతీ కార్యదర్శి జగదీష్, గోపాల్, రామ్మూర్తి, శోభన్ బాబు, ఉమాదేవి సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

## బెలుగుప్ప గ్రామంలో వైఎస్ఆర్సిపి ఎన్నికల ప్రచారం

**మీకు మంచి జరిగి ఉంటే మరోసారి వైసీపీకి ఓటెయ్యండి**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్** : మీకుమంచి జరిగి ఉంటే మరోసారి వైసీపీకి ఓటు వేయండి అంటూ బెలుగుప్ప గ్రామంలో ఇంటింటికి వైసిపి నాయకులు ఎన్నికల ప్రచారం గురువారం నిర్వహించారు. వైయస్ఆర్సీపీ నాయకులు బెలుగుప్పలో మెయిన్ బజార్, లక్ష్మీ బజార్ బీసీ కాలనీలో ప్రతి ఇంటింటికి వెళ్లి జగనన్న ప్రభుత్వంలో అందిన సంక్షేమ పథకాలు వివరాలు తెలిపి మరల ఇలాంటి సంక్షేమ పథకాలు అభివృద్ధి కావాలంటే, మరల వైసీపీ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించడం జరిగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో ఎలాంటి అవినీతి లేకుండా ప్రజలకు అర్హత ఉంటే చాలుసంక్షేమ పథకాలు అందాయని జగన్ ఇచ్చిన హామీలను 99% నెరవేర్చారని ఆంధ్రప్రదేశ్ అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో మరే రాష్ట్రంలోనూ లేవన్నారు. నవరత్నాల అమలు చేసి రాష్ట్రంలో పేదరికం నిర్మూలించామన్నారు కావున త్వరలో జరిగే ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వర రెడ్డికి, మరియు ఎంపీ అభ్యర్థి శంకర్ నారాయణ కు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు శివలింగప్ప, జేసిఎస్ కన్వీనర్ శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ రామేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ ఈశ్వర్, నాయకులు కర్ణాకర్, పాతన్న, పురుషోత్తం రాజు, పాలతిప్పేస్వామి, పూల ప్రసాద్, నరసింహారెడ్డి తిమ్మారెడ్డి, బాబురెడ్డి, గురుమూర్తి రెడ్డి, పాతన్న, సోమశేఖర్ రెడ్డి, భీమన్న, కిష్టప్ప, వెంకటేష్ నాయక్, శ్రీనివాస నాయక్, సుంక నాయక్, తిప్పు నాయక్ గోవింద నాయక్, లక్ష్మనాయక్, వంశీ నాయక్, సంతోష్ నాయక్, దేవేందర్ నాయక్, వాల్యానాయక్, కిషోర్ నాయక్, ఎస్సీ తిమ్మన్న, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య బాలికల పాఠశాలలో స్టేట్ టాపర్ ప్రణతిరెడ్డికి అభినందన సభ



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : అనంతపురం హౌసింగ్ బోర్డ్ కాలనీ శ్రీ చైతన్య బాలికల పాఠశాల ఏటీపీ 4లో, పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన తన్నేరు ప్రణతి రెడ్డి 598 మార్కులతో స్టేట్ టాప్ ర్యాంకును సాధించినందుకు గాను గురువారం రోజు అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తను 6 వ తరగతి నుండి 10 వ తరగతివరకు చదివిన హౌసింగ్ బోర్డు ఏటీపీ 4 గర్ల్స్ రెసిడెన్సియల్ క్యాంపస్ లో ఎ.జి.యం సుబ్బారెడ్డి 598 మార్కులు సాధించిన రైతు బిడ్డ ప్రణతి రెడ్డి తో పాటు పి. కీర్తన-590, యమ్. తన్విత -590,సి. శ్రీజరాయల్ -589, డి. నిహారిక-589, ఎన్. పూజిత -587, ఎస్. నవ్యశ్రీ -586, డి. నందిని -585, కే. రాజ్యశ్రీ -585, డి. చిన్మాయి -585, జి. చరిత -581, వై.వీ.పీ. కీర్తి -580 మార్కులు సాధించి విద్యార్థులను తల్లిదండ్రులను సత్కరించి వారితో కేక్ కటింగ్ చేయించారు.ప్రతి ఒక్క విద్యార్థిని ఆత్మ విశ్వసంతో, సంకల్ప సిద్ధితో ఉత్తమ ఫలితాలనుసాధించి యాజమాన్యానికి, తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకొచ్చారని తెలియజేశారు. పిల్లలు వారు చేసిన కృషి, ఉపాధ్యాయులు తీసుకున్న ప్రత్యేక శ్రద్ధను, సబ్జెక్టు వారీగా పిల్లలు ఎదుర్కొనే అంశాల్ని చక్కగా వివరించడం ఈ ఫలితాలను సాధించడానికి మూల కారణమన కొనియాడారు. స్టేట్ ర్యాంక్ సాధించిన తన కూతురు ఐ.ఏ.ఎస్ అధికారి కావాలని, ఆ దిశగా ప్రోత్సహిస్తామని ప్రణతి రెడ్డి తండ్రి, సత్యనారాయణ రెడ్డి ప్రత్యేకంగా తెలియజేసారు. అభినందన సభలో ప్రతి ఒక్కరూ ఆనందంతో పిల్లలతో తమకున్న అనుబంధాన్ని మరొకసారి గుర్తుచేసుకొని అభినందిం చారు. దీనితో పాఠశాల ఆవరణ మొత్తం తల్లిదండ్రులు, విద్యార్థులు పాఠశాల సిబ్బందితో , ఆనందోత్సవాలతో మునిగిపోయింది. పైగా బాణసంచా కాలుస్తూ చూపరులను ఆకట్టుకునే విధంగా ఏర్పాటు చేశారు. పిల్లలందరూ బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో , ఏటీపీ 4 ప్రిన్సిపాల్ సమీన ఖాన్, వైస్ వైస్ ప్రిన్సిపాల్ శమీనా , అకాడమిక్ కో ఆర్డినేటర్ నాగభూషణం, డీన్ సత్యనారాయణ, చంద్రమోహన్, టెన్త్ ఇంచార్జి రజియా, ఉపాధ్యాయ బృందం పిల్లలకు అభినందనలు తెలియజేసారు.

## సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకుందాం : గుమ్మనూరు శ్రీనివాసులు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్** : ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం గుంతకల్లు నియోజకవర్గం టిడిపి, బిజెపి, జనసేన(ఎన్డీఏ) ఉమ్మడి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు ఆయన సోదరుడు గుమ్మనూరు శ్రీనివాసులు గుంతకల్ నియోజకవర్గం కసాపురం గ్రామంలో డోర్ టు డోర్ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గుమ్మనూరు శ్రీనివాసులు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పుడు నుంచి పేద ప్రజలు అనేకరకాల ఇబ్బందులకు గురయ్యారని నిరుద్యోగ యువత ఉద్యోగాలు లేక పక్క రాష్ట్రాలకు తరలిపోవడం మనం చూసామని మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి వస్తే ఈ రాష్ట్రాన్ని అమ్మేస్తాడని కాబట్టి వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేసి ఎమ్మెల్యేగా గుమ్మనూరు జయరాంను గెలిపించాలని కసాపురం ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కసాపురం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు జనసేన బిజెపి నాయకులు, గుమ్మనూరు వెంకటేష్, చాయపురం చంద్ర, ప్రకాష్ రెడ్డి, పెద్ద బాబు గంతుల లక్ష్మన్న, దేవేంద్ర రామన్న హనుమన్నబండారి శివ, ఓబులేసు, వాల్మీకి సతీష్. బసప్ప, పాండు, శ్రీరామ్. మరియు కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.



## మున్సిపల్ చైర్మన్‌కు కుర్చీ కూడా లేకుండా చేసినా పట్టించుకోలేదు

▸▸ మొదటి పేజీ తరువాయి

మున్సిపాలిటీని ఆదర్శ మున్సి పాలిటీగా మారుస్తా, మున్సిపా లిటీ స్థలాన్ని అభివృద్ధి చేసి మంచి కాంప్లెక్స్ కట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తా, కళ్యాణదుర్గం ప్రాంతం తెలుగుదేశం పార్టీకి కంచుకోట అలాంటి చోట కార్యకర్తలను కంటికి రెప్పలాగా కాపాడుకుం టానన్నారు. అభివృద్దే నా అజెండాగా పనిచేసి ఈ ప్రాంత ప్రజలకు నిజాయితీగ సేవ చేసి, ప్రజల మనస్సులో నిలబడతానాని మాటిస్తున్నానన్నారు. ఎండను సైతం లెక్క చేయకుండా వచ్చిన ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిజెస్తున్నానన్నారు. కళ్యాణదుర్గం రిటర్నింగ్ అధికారి వారి కార్యాలయం నందు నామినేషన్ల ప్రక్రియ గురువారం ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు నామినేషన్ల ప్రక్రియ జరిగినది. ఇందులో భాగంగా గురువారం మూడోవ నామినేషన్ తెలుగు దేశం పార్టీ తరపున ఆమిలినేని సురేంద్ర బాబు నామినేషన్ దాఖలు చేయడం జరిగింది.

## రాష్ట్ర, ప్రజల భవిష్యత్తు కోసం ఎన్డీఏ కూటమికి అవకాశం ఇవ్వాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

హామీ ఇచ్చిన జగన్మోహన్ రెడ్డి ఎందుకు హామీని విస్మరించారో తెలపా లని డిమాండ్ చేశారు. మద్యపానం నిషేధం చేసే ఎన్నికల్లో ఓటు అడుగుతామని ప్రగ ల్బాలు పలికిన జగన్మోహన్ రెడ్డి ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నావని ప్రశ్నించారు. ఉద్యో గులను మద్యం షాపుల దగ్గర కాపల ఉంచిన ఘన జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఆ దుస్థితి రాకూడదంటే ఉద్యోగులు ఎన్నికల్లో వైసిపికి గట్టిగా బుద్ధి చెప్పాలని కోరారు. గత 20 సంవత్సరా లుగా ప్రజా జీవితంలో ఉన్నానని కష్టం వచ్చిన నష్టం వచ్చిన అండగా నిలబడినాన్ని తనకు అవకాశం కల్పించాలని నియోజ కవర్గ ఓటర్లను కోరారు.

# వైఎస్ఆర్‌సీపీలోకి చేరికల వెల్లువ

## ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సమక్షంలో చేరికలు



అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ : ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వైసీపీలోకి చేరికలు వెల్లువెత్తుతున్నాయి. గురువారం అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి సమక్షంలో పలువురు వైసీపీ కండువా కప్పుకున్నారు. వారందరినీ ఎమ్మె ల్యే అనంత పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధికి ఆకర్షితులై వైసీపీలోకి చేరికలు కొనసాగుతున్నాయని తెలిపారు. రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ సాధించేందుకు అందరూ కలిసి కట్టుగా పని చేయాలని సూచించారు. నగరంలోని 49వ డివిజన్‌కు చెందిన టీడీపీ నాయకులు వైయస్సార్ సీపీ నేత రమణారెడ్డి ఆద్వర్యంలో జూటూరు మారుతి, గొడ్డుమర్రి మురళి మోహన్, సావిత్రి, యలం కూరు లక్ష్మన్న, రాము, సత్తి, శేఖర్, రాజు, ఆదిలక్ష్మి, అమల, అనిత తదితరులు అనంత వెంకటరామిరెడ్డి స్వగృహం వద్ద వైసీపీలోకి చేరారు. అదేవిధంగా అనంతపురం రూరల్ పంచాయతీకి చెందిన రాప్తాడు రామాంజినేయులు, నరేష్, లలిత, మేఘన, నాగమణి, యమునతో పాటు పలు రజక కుటుంబాలు వైసీపీలో చేరాయి. ఇక వైసీసీ ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జల లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఆజాద్ నగర్‌కు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు వైఎస్ఆర్‌సీపీలో చేరారు. ఆజాద్ నగర్‌కు చెందిన నాగప్ప, శ్రీనివాసులు, మధుశ్రీ, ఓబులమ్మ, రాణి, షమీం, శంషాద్, వహీద, హుస్సేన్, ఈశ్వరమ్మ తదితరులు టీడీపీని వీడారు. అదేవిధంగా 22వ డివిజన్ వైసీపీ నేత చిరంజీవి ఆధ్వర్యంలో ఎంఐఎం నుంచి పలువురు ఎమ్మెల్యే అనంత సమక్షంలో వైసీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో షెక్షావలి, గౌస్‌మొహిద్దీన్, ఖాజామున్న, ఎర్రిస్వామి, కుళ్లాయప్ప, భవాని, లక్ష్మి, గౌసియా బేగం, హసీనా, దిల్షాన్, నూర్‌మహమ్మద్, నవీన్, షేక్ షెక్షావలి, ప్రకాష్, సాయి, తరుణ్, విష్ణు, లోకేష్, తేజ, భాస్కర్, రబ్బాని, రబియా, ఉస్మాన్ గని, చాంద్‌బాషా, ఖలీల్, దాదు, సాహుల్, అల్లా సాబ్, బాబా, గౌస్, కుమార్, ఆరిఫ్, సాబిర్ తదితరులు ఉన్నారు.

# పోటెత్తిన జనాభిమానం..

మొదటి పేజీ తరువాయి

అధ్యక్షుడు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి శాంతమ్మలు పాల్గొ న్నారు. వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్ అహ్మద్ పిలుపుమేరకు వైఎస్ఆర్సిపి కార్య కర్తలు, నాయకులు అభిమానులు వేల సంఖ్యలో తరలి రావడంతో కదిరి పట్టణమంతా జనాభిమానం ప్రధాన రహదారులు వైసిపి జెండాలతో కోలా హలం నెలకొంది. దాదాపు మూడు గంటల పాటు కదిరి పట్టణంలో ర్యాలీ సాగింది. నామినేషన్ మహోత్సవ ర్యాలీలో కీలుగుర్రాలు, డీజే వాహనాలతో ముందు మహిళలు, కార్య కర్తలు స్టెప్పు లేస్తూ సందడి చేశారు. జై జగన్.. జై మక్బుల్ అంటూ కార్యకర్తలు నినాదాలతో కదిరి పట్టణం హోరెత్తింది. వేల సంఖ్యలో తరలి వచ్చిన కార్యకర్తల, నాయకులు మండు తున్న ఎండను సైతం లెక్కచేయకుండా ర్యాలీలో పాల్గొన్నారు. 10 గంటలకే కార్య కర్తలు, నాయకులతో పట్టణంలో సందడి వాతావరణం. మహి ళల సైతం వైసీపీ జెండాలు చేతబూని చిందులు వేయడం జరిగింది. ర్యాలీలో తరలివచ్చిన అశేష వైసిపి నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బు ల్, పార్లమెంట్ అభ్యర్థి శాంతమ్మలు అభివాదం చేస్తూ.. నమ స్కారం పెడుతూ ముందుకు సాగారు. మాజీ ఎమ్మెల్యే అత్తర్ చాంద్ బాషా ఆధ్వర్యంలో పట్టణంలోని అంబే ద్కర్ సర్కిల్లో ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులకు గజ మాలవేసి ఘన స్వాగతం పలికారు. మండుతున్న ఎండ లలో ఉన్న పార్టీ శ్రేణులకు వాటర్ ప్యాకెట్లు మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు. కార్యక్రమంలో మాజీ మంత్రి మహమ్మద్ షాకిర్, కదిరి అసెంబ్లీ ఇంచార్జ్ పూల శ్రీనివాసులు రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కడపల మోహన్ రెడ్డి, అత్తర్ చాంద్ బాషా, పార్లమెంట్ పరిశీలకులు వజ్ర భాస్కర్ రెడ్డి, బిసి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బత్తల హరిప్రసాద్, మాజీ సమన్వయకర్త ఎస్ఎండీ ఇస్మాయిల్, వైఎస్ఆర్సిపి నాయకులు పరికి సాధిక్, సాదత్ అలీ , ప్రణీత్ కుమార్ రెడ్డి, అంజాద్ ఖాన్, సమీర్ ఖాన్, పట్టణ అధ్యక్షుడు కొలిమిజిలాన్, జగదీశ్వర్‌రెడ్డి తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు, ఎంపీపీలు, జడ్పిటిసిలు, మండ లాల కన్వీనర్లు, నాయ కులు కార్యకర్తలు, అభి మానులు, ప్రజాప్ర తినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్న వారిలో ఉన్నారు.





### చంద్రబాబుకు గుణపాఠం చెప్పండి.. బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి

చంద్రబాబు నాయుడు , పవన్ కళ్యాణ్ లు జతకట్టుకొని రాష్ట్ర అభివృద్ధి చేస్తున్న జగన్మోహన్ రెడ్డిని విమర్శిస్తూ.. మళ్లీ అధికారం కోసం తహతహలాడుతున్నారని వారికి బుద్ధి చెప్పాలని రాష్ట్ర జన విభాగం అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి పేర్కొన్నారు. కదిరిలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్ అహ్మద్ నామినేషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. చంద్ర బాబుకు అధికారం ఇస్తే ప్రస్తుతం కొనసా గిస్తున్న పథకాలన్నీ ఆపేస్తారని, ప్రజలు జాగ్రత్తగా ఉండి మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కదిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ బిఎస్ మక్బూల్ అహ్మద్ నామినేషన్ కార్యక్రమానికి వచ్చిన వారిని చూస్తే మళ్ళీ వైసిపిదే గెలుపు అంటూ పేర్కొన్నారు. ప్రజలకు మంచి నాయకుడు మక్బుల్ అహ్మద్ గెలిపించాలని కోరారు.

### నామినేషన్ దాఖ లు చేసిన ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్

కదిరి వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా బిఎస్ మక్బూల్ అహ్మద్ గురువారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఎన్నికల అధికారి వంశీ కృష్ణకు నామినేషన్ పత్రాలను అందజే శారు. ఇప్పటికే ఓ సెట్ నామినేషన్ దాఖలు చేయగా మరోసారి నామినేషన్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# జన సందోహం నడుమ బండారు శ్రావణి శ్రీ నామినేషన్

## ఆదరించండి అభివృద్ధి చేస్తా

### టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణి శ్రీ



శింగనమల మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గం తెలుగు దేశం, జనసేన, బీజేపీ, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణి శ్రీ నామినేషన్ గురువారం జన సందోహం నడుమ సాగింది. నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ మండలాల నుంచి వచ్చిన కార్యకర్తతో కొత్త మరవకొమ్మ నుండి పాత మరవ కొమ్మ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం శింగనమల తహసిల్దార్ కార్యాలయంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణి శ్రీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆలం నరసా నాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి, లాయర్ ఈశ్వర్ రెడ్డి, బండారు లీలావతిలు నామినేషన్ పత్రాలు శింగనమల నియోజక వర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెన్నెల శ్రీనుకు నామినేషన్ పత్రాలను అందించారు, ఈ కార్యక్రమంలో సింగనమల నియోజకవర్గటిడిపి నాయకులు నియోజకవర్గం వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అట్టహాసంగా మెట్టు గోవిందరెడ్డి నామినేషన్

మొదటి పేజీ తరువాయి





కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజా సమక్షంలో ర్యాలీలో పాల్గొన్న మెట్టు గోవిందరెడ్డి. అనంతరం బళ్లారి రోడ్డు నుండి ర్యాలీలో లక్ష్మీ బజార్ కార్యకర్తలతో ర్యాలీలో పాల్గొని రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా విలేకరుల తో మెట్టు గోవిందరెడ్డి ప్రసంగిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో రాయదుర్గాన్ని అభివృద్ధి చేస్తానని, భైరవాన్ తిప్ప ప్రాజెక్టుకు నీళ్లు ఇవ్వకపోతే నేను రాజకీయం సన్యాసం తీసుకుంటానని ఆయన ధీమాం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన మేనిఫెస్టో అమలుపరిచిన ప్రభుత్వంగా ప్రజలు ఆశీర్వదిస్తున్నారన్నారు. రాయదుర్గం అభివృద్ధికి శక్తివంచనీయ లేకుండా, యువతకు రైతులకు ప్రజలకు వలస పోయే కూలీలకు రాయదుర్గం నియోజకవర్గంలో పని కల్పించేందుకు సోలార్ వ్యవస్థను, గార్మెంట్ పరిశ్రమ అభివృద్ధి చేసి ఉపాధి కల్పిస్తానని ఆయన హామీ ఇచ్చారు. గెలిచిన వెంటనే రాయదుర్గం పట్టణానికి వీధిలైట్లు, సరెండర్లు, రోడ్లు తదితర మౌలిక సదుపాయాలన్నీ ఏర్పాటు చేస్తానన్నారు. యువతకు స్టీల్ ప్రాజెక్టును నేమకల్లు పరిసరాల ప్రాంతాల్లో ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తానన్నారు. రాష్ట్రంలో మరోసారి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాయదుర్గం ప్రజలు వైఎస్ఆర్ కాంగ్రెస్ అభ్యర్థి అయిన నన్ను గెలిపించి రాయదుర్గం అభివృద్ధిని నోచుకోవాలని చెప్పారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రజా సేవే మాధవ సేవగా భావిం చే నన్ను నియోజకవర్గ ప్రజలు చల్లని ఆశీర్వదంతో గెలిపించాలని నియోజకవర్గ ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. గత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యువతకు నిరుద్యోగ భృతి, రైతు రుణమాఫీ, మహిళా సంఘాల రుణమాఫీ, ఎన్నో హామీలు ఇచ్చి నెరవేర్చ లేదని ఆయన తెలుగుదేశం అధినేత చంద్రబాబుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయదుర్గం ప్రజలు వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తేవడానికి కంకణమ్మ కట్టుకున్నారని ఆయన జోష్యం చెప్పారు. చెప్పిన మాటను నిలబెట్టుకోవడమే నాకు తెలుసని చెప్పవే చేస్తామని మెట్టు గోవిందరెడ్డి అన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ అభ్యర్థి అయిన నన్ను ప్రజలు ఆశీర్వదించి రాయదుర్గం నియోజకవర్గం అభివృద్ధికి ప్రజలు తోడ్పడాలని ఆయన ప్రజలను కోరారు. అనంతరం మెట్టు గోవింద్ రెడ్డికి ఆయన అభిమానులు గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గోన్నారు.

# అట్టహాసంగా భవాని రవికుమార్ జన్మదిన వేడుకలు..

## పార్టీలకు అతీతంగా శుభాకాంక్షల వెల్లువ...

### బర్త్ డే విషెస్ తెలిపిన కూటమి అభ్యర్థి వెంకట ప్రసాద్



అనంతపురం విద్య మేజర్ న్యూస్: జనసేన రాష్ట్ర కార్యనిర్వహణ ప్రధాన కార్యదర్శి, అఖిల భారత చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షులు భవాని రవికుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళలు, చిరంజీవి అభిమానులు తో పాటు పార్టీలకు అతీతంగా వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు, ప్రజా కుల సంఘాల నేతలు భవాని రవికుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలువురు పుష్ప గుచ్చాలు అందజేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. జనసేన టిడిపి బిజెపి కూటమి అభ్యర్థి దగ్గుపాటి వెంకట ప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్మన్ నూరు మొహమ్మద్ తదితరులు భవాని రవికుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. భవాని మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని అభిలాషించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# జన ప్రభంజనం నడుమ ఉషశ్రీ నామినేషన్

మొదటి పేజీ తరువాయి



రహదారి గుండా పెద్ద ఎత్తున నామినేషన్ కు బయలుదేరారు. అడుగడుగునా నేతలు శ్రేణులు ఘన స్వాగతం పలికారు. హెూటల్ నందిని ఎదురుగ్గా క్రేన్ సాయంతో గజమాల వేశారు జనం నినాదాలతో హెూరోత్తించారు. జనం వేలాదిగా తరలి రావడంతో పెనుకొండ వీధులు కిక్కిరిసాయి జన సంద్రం నడుమ ఉషశ్రీ చరణ్ నామినేషన్ ర్యాలీ సాగింది. అనంతరం భర్త చరణ్ రెడ్డి కలసి నామినేషన్ వేసేందుకు సబ్ కలెక్టర్ కార్యాలయానికి వెళ్లారు అక్కడ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ కు నామినేషన్ సమర్పించారు. అనంతరం ఉషశ్రీ మీడియాతో మాట్లాడుతూ జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అన్ని ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయి. వన్స్ మోర్ జగన్ పెనుగొండలో కూడా వన్స్ మోర్ వైసిపి వై నాట్ 175 కి 175 కచ్చితంగా గెలుస్తామని మళ్లీ సీఎం జగన్మోహన్ రెడ్డి అని పెనుగొండ టూరిజం హబ్బుగా తీర్చిదిద్దుతామని ఉషశ్రీ అన్నారు.

## ఏసీబీ డీఎస్పీగా సుధాకర్ రెడ్డి బాధ్యతల స్వీకరణ



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా ఏసీబీ డీఎస్పీగా సుధాకర్ రెడ్డి గురువారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. విజయవాడ నుంచి బదిలీపై అనంతపురం ఏసీబీ డీఎస్పీగా ఇటీవల ఆయనను నియమించిన నేపథ్యంలో ఆయన బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

## నిరుద్యోగ జేఏసీ ప్రచారంలో పాల్గొన్న టిడిపి కూటమి అభ్యర్థి దగ్గుపాటి..



అనంతపురం సిటీ మేజర్ న్యూస్: నిరుద్యోగచైతన్య యాత్ర పేరుతో రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యో గులకు విద్యార్థులకు జరుగు తున్న అన్యాయాలను ప్రజలకు తెలియపరస్తు రాష్ట్రం మొత్తం తిరుగుతున్న నిరుద్యోగ జేఏసీ నాయకులు నేడు అనంతపురం నగరంలో స్థానిక సాయి నగర్ లో టిడిపి కూటమి అభ్యర్థి దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోయారు ఎటువంటి పరిశ్రమలు లేకుండా నిరుద్యోగులంతా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూ రాష్ట్రానికి నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుంది అంటూ ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుకు ఓటేసి తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో నిరుద్యోగ జేసి చైర్మన్ సిద్ధిక్, తెలుగుదేశం జిల్లా అధికార ప్రతినిధి సరిపుటిరమణ మాజీ కార్పొరేటర్ బల్లాపల్లవి , చైర్మన్ నూరు మహమ్మద్ టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీ నరసింహ మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి సైపుద్దీన్ ,ఫిరోజ్ జిల్లా కార్యదర్శి టిఎన్ఎస్ఎఫ్ నగర అధ్యక్షులు ఓబుల్ రెడ్డి టిడిపి మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూమ్, ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా పోలీస్ అబ్జర్వర్



హిందూపురం మేజర్ న్యూస్:- సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి హిందూపురం, లేపాక్షి లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ అదేవిధంగా కౌంటింగ్ కేంద్రాలను పోలీసు శాఖ అబ్జర్వర్ నాగాలాండ్ కు చెందిన ఇమ్నా లెనాస్స గురువారం ఉదయం తనిఖీ చేశారు. తొలుత హిందూపురం బిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తో కలిసి కళాశాల ప్రాంగణంలో కలియ తిరిగారు. ఈ సందర్భంగా ముందస్తు ఏర్పాట్ల చర్యలపై సంబంధిత అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం భద్రత ఏర్పాట్లపై స్థానిక అధికారులతో చర్చించారు. ముఖ్యంగా ఓట్ల లెక్కింపు కేంద్రంలో అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని దీనిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. అలాగే నియోజకవర్గాల వారీగా గదుల కేటాయింపు, ఈవీఎంలు, వివి ప్యాట్స్ భద్రపరిచే స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ చర్యలు తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్, హిందూపురం డిఎస్పి కన్జక్సన్ లతో ఆరా తీశారు. ఆ తర్వాత లేపాక్షి అంబేద్కర్ గురుకుల పాఠశాల లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్, ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే బిఎస్ఎఫ్ పోలీస్ సాయుధ పదాల విద్య నిర్వహణ అంశాలపై సంబంధిత శాఖ అధికారులతో అడిగి తెలుసుకున్నారు.అనంతరం ప్రపంచ ప్రసిద్ధిగాంచిన శిల్పకళానిధి లేపాక్షి వీరభద్రస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన లేపాక్షి ఆలయ ప్రాచుర్యత గురించి అడిగి తెలుసుకున్నాడు. అక్కడున్న శిల్ప కళలు, తైల వర్ణ చిత్రాలను,వేలాడుతున్న స్తంభాన్ని అర్ధాంతరంగా ఆగిపోయిన నాట్యమండపాన్ని అలాగే లేపాక్షి నంది విగ్రహాన్ని కూడా కాసేపు తిలకించారు. అనంతరం ఆలయ అర్చకులు ఆయన్ని ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి సిఐ లు ఈరన్న , తబ్రేజ్,ఎస్ఐ గోపి, టి.రెడ్డి శేఖర్, ఆర్ ఐ అమరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాసేవకే పరిటాల కుటుంబం అంకితం

### - ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సత్యకుమార్ యాదవ్..



**ధర్మవరం మేజర్ న్యూస్ :** పరిటాల కుటుంబం అనునిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజాసేవకే అంకితమయిందని ధర్మవరం నియోజకవర్గ ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. రాప్తాడు ఎమ్మెల్యేగా పోటీ చేయుచున్న పరిటాల సునీతమ్మ నామినేషన్ కార్యక్రమంలో గురువారం సత్య కుమార్ యాదవ్ పాల్గొన్నారు. పరిటాల సునీత స్వగ్రామమైన రామగిరి మండలంలోని వెంకటాపురంకు వెళ్లి అక్కడ పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ లతో కలిసి స్వర్గీయ పరిటాల రవీంద్ర ఘాట్ ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పరిటాల రవీంద్ర స్మారక స్థూపం వద్ద నివాళులు అర్పించారు. సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ పరిటాల శ్రీరాములయ్య నుండి పరిటాల శ్రీరామ్ వరకు గత కొన్ని తరాలుగా పరిటాల కుటుంబం ప్రజలతో మమేకమై వారికి అండగా నిలుస్తోందన్నారు. ప్రజలకు ఎటువంటి సమస్యలు వచ్చినా తామున్నామంటూ భరోసా ఇస్తూ ప్రజల ఆదరాభిమానాలను చూసుకున్నారు అని కొనియాడారు. పరిటాల సునీత జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నారని, కష్టాలను లెక్కచేయకుండా తమ ప్రాంత ప్రజల కోసం పోరాటాలు చేశారన్నారు. గతంలో ఆమె ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేశారని ప్రస్తుతం జరగబోవు ఎన్నికల్లో కూడా ఆమె రాప్తాడు నియోజకవర్గం లో అఖండ మెజారిటీ సాధించి రాబోవు ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో భాగస్వామి అవుతారని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో కదిరి మాజీ ఎమ్మెల్యే పార్థసారథి, బిజెపి అనంతపురం జిల్లా అధ్యక్షులు సంది రెడ్డి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ గురుకుల పాఠశాలల్లో ఐదవ తరగతి ప్రవేశాలకు 27న పరీక్ష

**- జిల్లాలో 11 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు - హాజరుకానున్న 2536 మంది విద్యార్థులు - జిల్లా బీసీ సంక్షేమ శాఖ డి.డి కుష్బు కొఠారి**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** మహాత్మ జ్యోతిబాపూలే బిసి గురుకుల పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి ఐదవ తరగతి ప్రవేశాలకు విద్యార్థులకు ఈనెల 27న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు జిల్లా బీసీ సంక్షేమ శాఖ డి.డి కుష్బు కొఠారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతపురం జిల్లాలోని బీసీ గురుకులాల్లో ఐదవ తరగతిలో 240 సీట్లకు గాను 2536 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ ప్రవేశ పరీక్ష జిల్లాలో 11 పరీక్ష కేంద్రాలల్లో జరుగుతాయని ఆమె తెలిపారు. ప్రవేశ పరీక్ష రాసే విద్యార్థులు ఆయా మండల కేంద్రాల్లో పరీక్ష కేంద్రాల అడ్రస్ వివరాలను కింద కనబరిచిన సెల్ నెంబర్లకు సంప్రదించి తెలుసుకోవాలని డి.డి తెలిపారు. వజ్రకరూరు మండలం పెన్నహోబిళం పరీక్ష కేంద్రం సెల్ నెం. 94905 00015, కుందుర్పి పరీక్ష కేంద్రం, సెల్ నెం: 6309292018, నార్పల మండలం ఈస్ట్ నరసాపురం సెల్ నెం:9000861117, డి.హీరేహల్ పరీక్షా కేంద్రం సెల్: 888621988, గోనభావి పరీక్షా కేంద్రం, గుమ్మగట్ట మండలం సెల్: 9492323484, కళ్యాణదుర్గం ప్రభుత్వ బీసీ బాలికల హస్టల్, బ్రహ్మసముద్రం రోడ్డు సెల్ నెం. 8008671755, రాయదుర్గం ప్రభుత్వ బీసీ బాలుర హస్టల్, శాంతినగర్ సెల్ నెం. సెల్: 7680092618, అనంతపురము నగరంలోని రామ్‌నగర్‌లో ఉన్న శింగనమల ప్రభుత్వ బీసీ బాలికల హస్టల్, సెల్: 7989155909, అనంతపురము నగరంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని బీసీ బాలుర హస్టల్ సెల్ నెం. 9703800326, అనంతపురము అర్బన్ ప్రభుత్వ బీసీ బాలికల హస్టల్, సర్వజన ఆస్పత్రి వెనుక వైపు, అరవింద్ నగర్, 1 క్రాస్ సెల్: 6281169110, అనంతపురము నగరంలోని హౌసింగ్ బోర్డులో ఉన్న నార్పల బీసీ బాలికల హస్టల్ సెల్ నెం. సెల్: 9494543109లకు సంప్రదించాలని తెలిపారు. విద్యార్థులకు సందేహాలు ఉంటే అనంతపురం జిల్లా మహాత్మా జ్యోతిబాపులే బీసీ గురుకుల పాఠశాలల కన్వీనర్ సంగీత కుమారి సెల్ నం. 90008 61117ని సంప్రదించగలరని డి.డి కుష్బు కొఠారి తెలిపారు.

### రెండవ సెట్ నామినేషన్ దాఖలు చేసిన

## కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వజ్జల మల్లికార్జున



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** అనంతపురం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వజ్జల మల్లికార్జున (పాలమల్లి) గురువారం ఆయన తరుపున కాంగ్రెస్ పార్టీ నాయకులు రెండవ సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఆయనను బలపరుస్తూ నగరంలో సిపిఐ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇండియా కూటమి అభ్యర్థులు భారీ ర్యాలీని నిర్వహించారు. నగరంలోని పలు ప్రాంతాల గుండా ర్యాలీ కొనసాగింది. అనంతరం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో రెండవ సెట్ నామినేషన్ పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన నివాసంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు మంత్రోచ్ఛారణతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడి నుంచి జిల్లా కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ కొనసాగింది. డబ్బులు పటాకాయలతో నగరంలో హోరెత్తించారు. నామినేషన్ ఘట్టం పూర్తి చేసుకున్న తర్వాత నగరంలోని పలు ప్రాంతాలలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ తోనే దేశం సుభిక్షంగా ఉంటుందని పిలుపునిచ్చారు. అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానులు కార్యకర్తలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.







# చంద్రబాబుతోనే అభివృద్ధి



## -ప్రచారంలో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని మండ్లి గ్రామ పంచాయతీ మండ్లి, ముద్దుపుకుంట, జూలుకుంట గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యమని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ప్రవేశపెట్టబోయే సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేయించి భారీ మెజార్టీతో గెలిపించాలని తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి, ఉమ్మడి హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బికె. పార్థసారథి, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ ఓట్లు అభ్యర్థించారు. అనంతరం గోరంట్ల మండలం ఎగువ గంగంపల్లి గ్రామానికి చెందిన 3 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. చేరిన వారిలో బొజ్జప్ప, ఆదినారాయణ, సాయి ఉన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధర్మవరం అభివృద్ధి చెందాలంటే సత్యకుమార్‌ని గెలిపించండి

## -సతీమణి విస్తృత ప్రచారం



**ధర్మవరం మేజర్ న్యూస్** ధర్మవరం అభివృద్ధి చెందాలంటే బిజెపి అసెంబ్లీ అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ ను గెలిపించాలని సతీమణి త్రివేణి ఓటర్లకు పిలుపునిచ్చారు. గురువారం త్రివేణి మహిళలతో కలిసి ఏడవ వార్డులో భారీ ఎత్తున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రచారం సందర్భంగా పట్టణ ప్రజలు అపూర్వ స్వాగతం పలకడం జీవితంలో మర్చిపోలేనిదన్నారు. తన భర్త సతీష్ కుమార్ యాదవ్ గెలిచిన తర్వాత ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తారని ఆమె పేర్కొన్నారు.. సత్య కుమార్ యాదవ్ మాటల మనిషి కాదని చేతల మనిషిని నిరూపించుకునేందుకు అవకాశం ఇస్తున్నారనడం లో ఎటువంటి అతిశయోక్తి లేదన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రావడం సత్యమని చేనేతల అభివృద్ధికి పరిశ్రమను మరింత ముందుకు తీసుకెళ్లడానికి కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రత్యేక నిధులు తీసుకొచ్చి ధర్మవరాన్ని అభివృద్ధి పదం వైపుకు నడిపించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. దేశంలో బిజెపి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలు ప్రతి ఇంటింటికి చేరేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి మహిళకు తల్లి వందనం కింద ఇంట్లో చదువుకునే పిల్లలు ఎంతమంది ఉన్నా ఒక్కొక్కరికి 15000 చొప్పున అందించడం జరుగుతుందన్నారు. 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే కాకుండా ఎవరైనా నిరుద్యోగులను నిలిచిపోతే నెలకు 3000 రూపాయలు చొప్పున అందించడం జరుగుతుందన్నారు. చేనేతలకు 200 విద్యుత్తు యూనిట్లు వరకు ఉచిత బిల్లు ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. రైతన్నలకు 20000 రూపాయలు అందించే బాధ్యతను కూడా ప్రభుత్వమే తీసుకుంటుందన్నారు. ప్రతి ఇంటికి మూడు గస్ కనెక్షన్లు ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు ఇవే కాకుండా ప్రజా సంక్షేమం కోసం మరెన్నో పథకాలు కూడా తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకురాళ్ళు బేబీ, సునంద, కత్తుల సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీలకు న్యాయంకోసం ఎన్డీఏ కూటమిని గెలిపించుకుదాం

## – మాదిగ కుల సంఘాల ఐక్యకూటమి రాష్ట్ర నాయకుల పిలుపు



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్‌సీపీ ఐదేళ్ల పాలనలో ఎస్సీ సంక్షేమ పథకాలను రద్దు చేసి తీవ్ర అన్యాయం చేసిందని, మరోమారు రాష్ట్రంలో ఆ పార్టీని గెలిపిస్తే ఎస్సీ ప్రజలు అడుక్కునే పరిస్థితులు ఏర్పడుతాయని, ప్రతి మాదిగ,మాల సోదరులు రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమిని గెలిపించుకుందామని మాదిగ కుల సంఘాల ఐక్యకూటమి రాష్ట్ర నాయకులు పిలుపునిచ్చారు. గురువారం నగరంలోని స్థానిక పెన్షనర్స్ భవన్‌లో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్‌జె ప్రకాష్,జై మాదిగ బేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొదమల బింజిమీన్, మాదిగ దండరో రాష్ట్ర అధ్యక్షులు పొన్నెకంటి రమేష్, నవ్య చర్మకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏజండ్ల సుబ్బారావు, బేడ బుడగ జంగం సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనయ నాగేశ్వరరావులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఐదేళ్లలో ఎస్సీ,ఎస్టీ కార్పొరేషన్లకు చిల్లి గవ్వ ఇవ్వకుండా నిర్వీర్యంచేశారన్నారు. గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న ఉమ్మడి రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలై ఎంతో మంది ఎస్సీలు ఉద్యోగాలు పొందారన్నారు. మళ్లీ చంద్రబాబును ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటే ఎస్సీ వర్గీకరణ అమలౌతుందని తెలిపారు.ఐక్యకూటమి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలని విస్తృతంగా ప్రచారం కూడా నిర్వహిస్తాని వారు తెలియజేశారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధికార ప్రతినిధి అక్కులప్ప, నాయకులు లక్ష్మణ్,ఎంసీ సుంకన్న, సి.గంగాద్రి, సంపత్‌కుమర్ , ఉదయ్‌కుమర్, జిపి నరసింహులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో

# నారాయణ సేవ

**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి బాబా వారి దివ్య అనుగ్రహ ఆశిస్సులతో ప్రతి గురువారం చేయునట్లు ఈ గురువారం కూడా చిలమత్తూరులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు శ్రీసత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నారాయణ సేవను నిర్వహించడమైనది. ఈ సేవలో సుమారు 130 మంది గ్రామీణా ప్రాంతాల నుండి ఆరోగ్య పరీక్షలు నిమిత్తం వచ్చు గర్భిణీ స్త్రీలు వీరి సహాయకులు, ఆరోగ్య కార్యకర్తలు, వైద్యం కోసం వచ్చు వారు, పారిశుధ్య కార్మికులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ వారం నారాయణ సేవకు నాగరాజు యాదవ్ సహకారాన్ని అందించారు. నారాయణ సేవకు సహకరించువారు 9441377449, 6300910346కు సంప్రదించగలరన్నారు.



## ఉషశ్రీ నామినేషన్‌కు

# భారీగా తరలిన వైకాపా నాయకులు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పెనుగొండ వైఎస్ఆర్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి ఉషశ్రీ చరణ్ రెడ్డి నామినేషన్ మహోత్సవానికి గోరంట్ల పంచాయతీ పరిధిలోని గుమ్మయ్యగారిపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. గత రెండురోజుల క్రితం నుండి ఉషాశ్రీ నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి స్థానిక నాయకులు కొమ్మూరు మల్లికార్జున రెడ్డి, ఎంపిటిసి భర్త కె.వెంకటేష్, ఆర్టీసీ వార్డు సభ్యులు పెద్దింటి రమేష్ బాబు, డ్రైవర్ పక్రోద్దీన్ సబ్ కలగేరి రఘునాథరెడ్డి, యాలేటి శ్రీనివాస్ రెడ్డి, సాతెల ఈశ్వర్ రెడ్డి, బోయ ఈశ్వరప్ప ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి వైఎస్ఆర్ పార్టీ పెనుగొండ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషాశ్రీ నామినేషన్‌కు తరలి రావాలని పిలుపునిచ్చారు. నామినేషన్ దాఖలు కార్యక్రమానికి వచ్చే ప్రజలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించి బస్సులు కార్లలో నామినేషన్ కార్యక్రమానికి పెద్దఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున జై జగన్ జైజై జగన్ జై ఉషాక్క జైజై ఉషాక్క అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మత్తిలి శ్రీనివాస్ రెడ్డి, రాజారెడ్డి, బోయ రంగా, కుల్లయ్యప్ప, పెద్దింటి రామచంద్ర, మధుసూదన్ రెడ్డి, మదన్ మోహన్ రెడ్డి, కలగేరి అదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా పట్ల అప్రమత్తంగా ఉండండి



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మలేరియా వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ శృతి పిలుపునిచ్చారు. ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని గోరంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ర్యాలీ, అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ శృతి మాట్లాడుతూ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా వుంచు కోవాలి. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే పాటించాలి. నీటి నిల్వ ప్రాంతాలలో దోమలు అభివృద్ధి చెందకుండా చూడాలని, వ్యాధి ప్రబలిన ప్రాంతాలలో, అలాగే దోమల నివారణకు మరియు లార్వా నివారణకు ఫాగింగ్, దోమల నివారణ మందులు పిచికారీ చేయించాలన్నారు. దోమతెరలు వాడాలని దోమ కాటు నుండి రక్షణ పొందాలని, చిన్న దోమ పెద్ద ప్రమాదం అన్నారు. దోమ కుట్ట రాదు దోమ పుట్ట రాదు. మలేరియా నివారణకు వైద్య సిబ్బందికి అలాగే పంచాయతి, మున్సిపాలిటీ సిబ్బందికి సహకారం అందించి ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఉషశ్రీ చరణ్ నామినేషన్‌కు తరలిన అభిమానులు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు వేలాదిమంది బయలుదేరి ఉషశ్రీ చరణ్ నామినేషన్ కార్యక్రమానికి పెనుగొండకు వెళ్లారు. ప్రతి గ్రామం నుండి ఉత్సాహంగా 9 గంటల నుండి దప్పులతో కేరింతలతో ఆయా గ్రామాలలో ర్యాలీగా బయలుదేరి జగన్ జై ఉషశ్రీ జై అంటూ నినాదాలతో బస్సులలో సుమోలలో ద్విచక్ర వాహనాలలో ర్యాలీగా వెళ్లారు. ఎంటర్ను కూడా లెక్క చేయకుండా జగన్ కోసం ఉషశ్రీ గెలుపు కోసం మహిళల సైతం పెద్ద ఎత్తున రావడం వేలమంది తమ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషాయికమని ప్రతి ఒక్కరికి ఆమె సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుకున్నారు. మండలంలోని యువ నాయకులు జడ్పిటిసి అశోక్, ఉప సర్పంచ్ వేణుగోపాల్, ఇంచార్జ్ రాఘవరెడ్డి, యువత ప్రతి ఒక్కరిని పలకరిస్తూ అభివాదం చేస్తూ నాయకులు, అభిమానులకు జోష్ నింపారు.

# తెలుగు తమ్ముళ్ల అత్యుత్సాహం



**బుక్కరాయసముద్రం,మేజర్ న్యూస్ :**తెలుగు తమ్ముళ్ల ఉత్సాహం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కి ఉమ్మడి టీడీపీ శాసనసభ అభ్యర్థి బండారు శ్రావణి శ్రీ నామినేషన్ సందర్భంగా ఈ సంఘటన చోటు చేసుకుంది. ఆ గజమాలలో బండారు శ్రావణి శ్రీ చిత్రపటాలు ఉండడం గమనార్హం.బాబా సాహెబ్ కు అవమానం –జడ్పిటిసి సభ్యుడు నీలం భాస్కర్ బండారు శ్రావణి శ్రీ నామినేషన్ సందర్భంగా బాబా సాహెబ్ కు అవమానం జరిగిందని, బండారు శ్రావణి శ్రీ కి వేసిన గజమాలను మల్లి తిరిగి బాబాసాహెబ్ కు వేయడమేంటని జడ్పిటిసి సభ్యుడు నీలం భాస్కర్ మండిపడ్డారు. ఇది వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని, దళిత సోదరులు కూడా ఇలాంటి సంఘటన పైన పెదవి విప్పితే

## ప్రపంచ మలేరియా దినోత్సవంపై అవగాహన ర్యాలీ



నల్లమాడ, మేజర్ న్యూస్ : రెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అధికారి గనేక ఆధ్వర్యంలో గురువారం రెడ్డిపల్లి గ్రామం నందు ప్రపంచ మలేరియా దినోత్సవం పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలకు పలు సూచనలు చేశారు. దోమ పుట్టకూడదు పుట్టకూడదు.. వేపాకు పొగ..దోమకు సెగ, మలేరియా అంతం.. మనందరి పంతం, శుక్రవారం ఫ్రైడే ను పాటిద్దాం అంటూ ప్రతిజ్ఞ చేశారు. గ్రామాల ప్రజలు ఇళ్ల వద్ద నీటి నిల్వ ఉంచుకోకూడదని సూచిం చారు. జ్వరం వచ్చిన వెంటనే ప్రభుత్వాసుపత్రికి రావాలని సూచిం చారు. కార్యక్రమంలో సిహెచ్ఓ రామాంజలు, రామచంద్ర, పిహెచ్ఎస్ మహబూబ్ బాషా, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్లె సింధూర రెడ్డి గెలుపు కోసం ప్రచారం



నల్లమాడ, మేజర్ న్యూస్ : ఎన్నికల సమయం దగ్గర పడు తున్న కొద్దీ అభ్యర్థులు ప్రచారం మరింత ఊపందుకుంది. పుట్టపర్తి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి గెలుపు కోసం భర్త, టిడిపి నాయకులు పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. గురువారం మండలం లోని ఎర్రవంకపల్లిలో ప్రచార కార్యక్రమాన్ని ఆయన నిర్వహిం చారు. ఇంటింటికి వెళ్లి వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి పల్లె సింధూర రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. కాగా పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి ప్రచార కార్యక్రమానికి హాజరుకాగా మహిళలు టిడిపి మహిళా కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆయనకు ఘన స్వాగతం పలక దంతో పాటు హారతులు పట్టి స్వాగతం పలికారు.

## ఘనంగా మారెమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం

### – ముక్తియార్ బాష ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



తనకల్లు,మేజర్ న్యూస్ : మండల పరిధిలోని రత్నే నాయక తాండలో గురు వారం నూతనంగా నిర్మిం చిన మారమ్మ దేవాలయం, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వ హించారు. ముఖ్యఅతిథిగా విచ్చే సిన ముక్తియార్ భాషాకు పూలమా లలు వేసి, డప్పు వాయిద్యాలు, డాన్సు లతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అమ్మ వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా కుల మతాలకతీతంగా ముక్తి యాభాష ఆధ్వ ర్యంలో మూడు లక్షల రూపాయల వ్య యంతో మూడు రోజుల పాటు అన్న దాన కార్యక్రమం తోపాటు 600 మంది గిరిజన మహిళలకు చీరల పంపిణీ కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన ముక్తీ యార్ భాషాకు గ్రామ స్తులు దుశ్యాలువ లతో సత్కరించి కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన పెద్దలు, యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యోగి

**గాండ్లపెంట, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్న ఉద్యోగులు ఎవరు ఎన్నికల ప్రచారంలో పాల్గొనకూడదని ఎన్నికల సంఘం స్పష్టంగా ఆదేశించింది. ఆదేశాలు తమకేమీ వర్తించే ఉన్న రీతిలో కొందరు ఉద్యోగులు ఎన్నికల కోడ్ను ఉల్లం ఘిస్తూ ప్రచార కార్యక్రమంలో పాల్గొంటున్నారు. గురువారం కదిరి పట్టణంలో వైఎస్ ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్ అహ్మద్ నామినేష న్ కార్యక్రమంలో ప్రభుత్వ మద్యం దుకాణం లో పనిచేస్తున్న సేల్స్మెన్ ఎస్ఎండి ఫిరోజ్ పాల్గొ ని చిందులు తొక్కారు. ఆయన చూసిన పలువురు ఉద్యోగి చిందులను పలువురు తీవ్రంగా తప్పుప ట్టారు.




# అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తా

### – పుట్టపర్తి కాంగ్రెస్ అభ్యర్థి మధుసూదన్ రెడ్డి



పుట్టపర్తి మేజర్ న్యూస్: సార్వత్రిక ఎన్నికలలో పుట్టపర్తి నియోజక వర్గం నుంచి అవకాశం ఇస్తే అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి ఆర్డీఓ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి భాగ్యరే ఖ కు మధుసూదన్ రెడ్డి తనతో పాటు సతీమణి వైశాలిని తన్వీజ తో కలసి నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో సమస్యలు అధికంగా వున్నాయని వాటిని పరిష్కారించడంలో ప్రస్తుత ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి లు పూర్తిగా విపలమయ్యారన్నారు. అధికార,ప్రతిపక్ష పార్టీ నాయకులు ప్రజా సమస్యలను పరిష్కరించకుండా ప్రజలను మోసం చేస్తున్నార న్నారు. ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డికి ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజలు గుర్తుకొస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి గెలిపిస్తే పుట్టపర్తి నియోజకవర్గంలో అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తాను అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బెంగుళూరు, హైదరాబాదు ఇతర రాష్ట్రాలకు వలసలు వెల్లకుండా నివారిస్తామ న్నారు. ప్రతి మండలంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తామన్నారు. ఉపాధి కూలీలకు దినసరి కూలీ 400 రూపాయ లకు పెంచుతామన్నారు. మండల కేంద్రానికి రెండు వరుసల రహదారులు వేయిస్తామని తెలిపారు. రైతులను ఆదుకోవడానికి రెండు లక్షల రూపాయలు రుణమాఫి చేస్తామని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి ఆదుకుంటామన్నారు. కాంగ్రెస్ పార్టీ తొమ్మిది గ్యారీంటీ పథకాలను ప్రజలకు అందిస్తామన్నారు. మే 13 వ తేదీన జరిగే పోలింగ్ లో ప్రజలు సరైన తీర్పు ఇవ్వాలన్నారు..ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు కదిరప్ప,సీనియర్ నాయకులు భాషా బాబు,జిల్లా నాయకులు ఎర్రగుండ్ల వాసుదేవ రెడ్డి, ఆలకుంట్ల రామాంజనే యులు,సంతోష్ రెడ్డి,సురేందర్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, జెరిపిటి శ్రీనివాసులు, పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఎన్నికల పరిశీలకులు

### – ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయవచ్చు

పుట్టపర్తి మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లాకు ఇద్దరు జనరల్ అబ్జర్వర్ల నుఎన్నికల కమిషన్ నియమించింది. గురువారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అరుణ్ బాబును జనరల్ అబ్జర్వర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. మడకశిర, హిందూపురం, పుట్టపర్తి, కదిరి అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎన్నికల సాధారణ పరిశీలకులు గా కర్ణాటక రాష్ట్రానికి సంబంధించిన సీనియర్ ఐఏఎస్ అధికారి అన్బుకుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భం గా అన్బుకుమార్ మాట్లాడుతూ మడకశిర, హిందూపురం, పుట్టపర్తి , కదిరి నియోజకవర్గాల ఎన్నికల నియమావళి ఉల్లంఘనలపై తన 9849288783 ఫోన్ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చ న్నారు. 3 నియోజకవర్గాలకు ఎన్నికల సాధారణ పరిశీలకులుగా బాధ్యతలు చేపట్టిన మహారాష్ట్ర రాష్ట్రానికి సంబంధించిన సీనియర్ ఐఏఎస్ అధికారి దీపక్ రామచంద్ర తివారి మాట్లాడుతూ రాప్తాడు, పెనుగొండ, ధర్మవరం నియోజకవర్గం ఎన్నికల నియమావళి ఉల్లంఘున పై తన 9849288782ఫోన్ నెంబర్ ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చున్నారు. జిల్లాలో సాధారణ జిల్లాలో ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేంతవరకు ప్రజలు ఎన్నికల నియమావళి ఉల్లంఘున, శాంతి భద్రతలు, తదితర ఎన్నికలకు సంబంధించి ఏ విషయంపైన అయినా తనకు ఫిర్యాదు చేయవచ్చున్నారు.



జిల్లా అరుణ్ బాబుతో సమావేశమైన పరిశీలకులు

## నీటి సమస్య తీర్చాలని సచివాలయంలో ఫిర్యాదు

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మండల పరిధిలోని కొట్లపల్లి బీసీ కాలనీలో నీటి సమస్య తీర్చాలని గ్రామానికి చెందిన పలువురు గ్రామ సచివాలయంలో ఫిర్యాదు చేశారు. పుట్టపర్తి మండల పరిధిలోని కొట్లపల్లి బీసీ కాలనీ వాసులైన మాజీ ఎంపీటీసీ నాగిరెడ్డి, రామయ్య, బేల్దారి రామాంజి, రాములమ్మ, ఆంజనేయులు, లక్ష్మమ్మ గురువారం కాలి బిందెలతో గ్రామ సచివాలయం వద్దకు వెళ్లి నిరసన తెలి పారు. గంటపాటు ఆక్కడే నిరసన తెలిపిన అనంతరం గ్రామ సచివాలయంలో అధికా రులు అందుబాటులో లేని కారణంగా విధుల్లో ఉన్న మహిళా పోలీసుకు విన్నవిం చారు. కొట్లపల్లి ,సురగానిపల్లి, రెండు



గ్రామాలకి కలిపి గ్రామ పంచాయతీ నీటి పథకానికి సంబంధించి మూడు బోర్లు ఉండగా అందులో ఒక బోరు మరమ్మతుకు నోచుకోగా, రెండు బోర్లలో నీరు సమృద్ధిగా రాకపోవడంతో బీసీ కాలనీలో గత నెలరోజుల నుండి నీటి సమస్య నెలకొంది. దాంతో గ్రామస్తులు వ్యవసాయ బోర్లు బావులు వద్దకు వెళ్లి నీటిని తెచ్చుకుంటు న్నట్లు తెలిపారు. గ్రామంలోని అంగన్వాడి కేంద్రం వద్ద కేంద్ర ప్రభుత్వ నిధులతో గత సంవత్సరం బోరు వేశారు. ఆ బోరు నందు పుష్కలంగా నీరు లభించినా దానిని అధి కారులు ఉపయోగించక, మోటారు పైప్ లైన్ వేయకపోవడంపై గ్రామస్తులు మండి పడ్డారు. ఈ బోరు నుండి గ్రామంలో ఉన్న పైప్ లైన్‌కు నీటి సరఫరా చేస్తే గ్రామంలో అన్ని ప్రాంతాలకు నీరు పుష్కలంగా మందు తాయని తెలిపారు. కావున అధికారులు వెంటనే స్పందించి గ్రామంలో నీటి సమస్య తీర్చాలని కోరారు. అంతేకాక కొన్ని ప్రాంతాల్లో గేట్ వాలువలు ఏర్పాటుచేసి ఎగువ ప్రాంతాలకు నీరు అందే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## పీసీఆర్ ఆధ్వర్యంలో తరలిన వైసీపీ శ్రేణులు

పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : గుంతకల్లు నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి వై వెంకట్రామిరెడ్డి నామినేషనుకు గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నాయ కులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివెళ్లారు. కార్యక్రమంలో వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆఖరి రోజు 14 మంది నామినేషన్ దాఖలు

మడకశిర మేజర్ న్యూస్ : నామినేషన్ దాఖలుకు ఆఖరి రోజు గురువారం 14 మంది ఎన్నికల బరిలో నిలువదలిచిన అభ్యర్థులు తమ నామినేషన్లను రిటర్నింగ్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నాని ఆర్వో గౌరి శంకర్ తెలిపారు. ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ తరుపున సుధాకర్, టిడిపి పార్టీకి చెందిన ఎంఎస్ రాజు రెండు సెట్లు, వైసిపి తరుపున ఈరలక్కప్ప, రాడికల్ పార్టీ ఆఫ్ ఇండియా పరదేశన్న గారి హనుమంత రాజు, బహుజన్ సమాజ్ పార్టీకి ఇందివర్, తిప్పేస్వామి వైఎస్ఆర్‌సిపి తరుపున, నరసప్ప గారి మంజునాథ్ టిడిపి తరపున, 7 మంది ఆయా పార్టీల తరపున నామినేషన్లు దాఖలు చేసుకు న్నారు. స్వతంత్ర అభ్యర్థులుగా ఎం. ఈరన్న, ఎం. ఇ డాక్టర్ సునిల్ కుమార్, ధనరాజ్, ఎం రాజన్న, మోరు బాగుల్ రాజ్, ఎస్ సునీల్ కుమార్లు ధరఖాస్తులు చేసుకున్నారు.

# స్వర్ణాంధ్ర సాకారం చంద్రబాబుతోనే సాధ్యం

## – గుంతకల్లు నియోజక వర్గం అసెంబ్లీ ఎన్డీయే అభ్యర్థి గుమ్మనూరు జయరాం

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** విజన్ ఉన్న నాయకుడు నారా చంద్రబాబునాయుడు.. ఆయన ప్రభుత్వంలో ఓ సభ్యుడిగా పని చేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నా. స్వర్ణాంధ్ర సాకారం చంద్రబాబునాయుడుతోనే సాధ్యపడుతుందని మాజీ మంత్రి, గుంతకల్లు నియోజక వర్గం అసెంబ్లీ ఎన్డీయే అభ్యర్థి గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. మండలంలోని నెమళ్లపల్లి, సొరకాయలపేట, ఎద్దులపల్లి, పాళ్యం, అప్పాజిపేట గ్రామాల్లో గురువారం అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పల్లెలే ప్రగతికి పట్టుకొమ్మలని విశ్వసించే నాయకుడు చంద్రబాబునాయుడు అన్నారు. ఆయన సారధ్యంలో గుంతకల్లు నియోజకవర్గ ప్రజలకు సేవ చేసే భాగ్యం లభించడం నా పూర్వజన్మసు కృతంగా భావిస్తున్నానన్నారు. నేను అందరినీ సమానంగా చూస్తానన్నారు. సిఫా రసు, ఉన్నోడు, లేనోడు అనే తారతమ్యం నాకు తెలీదన్నారు. మీకు, మీ గ్రామానికి ఏ అవసరం వచ్చినా నన్ను ఎమ్మెల్యేగా కాకుండా మీ ఇంటి మనిషిగా భావించి తెలియజేయవచ్చునన్నారు. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం పురోభివృద్ధి సాధిస్తుందన్నారు. ప్రస్తుత పరిస్థితిలో రాష్ట్రానికి భవిష్యత్తు కావాలంటే



చంద్రబాబు సీఎం కావాలన్నారు. చంద్రబాబునాయుడు సీఎం కావాలంటే నేను (గుమ్మనూరు జయరాం) ఎమ్మెల్యేగా గెలుపొందాలని సూచించారు. పెడదోవ పడుతున్న యువతకు ఉద్యోగ అవకాశాలు రావాలంటే బాబు మళ్లీ రావాలని అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.

కేంద్రంలోనూ ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడనుందని, ఎంపీగా తనను గెలిపిస్తే అనం తపురం పార్లమెంట్ను అభివృద్ధి పథకంలో నడిపిస్తానని ఆయన హామీ ఇచ్చారు. టీడీపీ బీసీల కు పెద్దపీట వేసిందన్నారు. బడుగు, బలహీన వర్గా లకు టీడీపీ రాజకీయ అధికారం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ డాక్టర్స్ సెల్ జిల్లా అధ్యక్షు రాలు డాక్టర్ పత్తి హిమబిందు, మాజీ జడ్పీటీసీ, మాజీ రాష్ట్ర కార్యదర్శి దాసరి లక్ష్మీకాంతమ్మ, గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ప్రభాకర్ చౌదరి, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామాంజనేయులు నాయక్, జిల్లా అధ్యక్షులు రమేష్ నాయక్, మండల కన్వీనర్ ముసలిరెడ్డి, ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాసులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116


# పథకాల అమలు కోసం "ఫ్యాన్" గుర్తుకే ఓటు

## – టీడీపీ హయాంలో కరువు కాటకాలే.. – వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** కుల, మత, రాజకీయాలకతీతంగా పేదలందరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేస్తేనే సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టే సంక్షేమ పథకాల అమలు అవుతాయని శింగనమల వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు అన్నారు.బుక్కరాయసముద్రం మండలం రేగడికొత్తూరు, పొడరాళ్ళ, వడియంపేట, బి.కొత్తపల్లి గ్రామాలలో "మన ఊరికి మన వీరా "కార్యక్రమంలో భాగంగా గడపగడపకు వైయస్సార్ ఎన్నికల ప్రచారాన్ని పార్టీ శ్రేణులతో కలసి ఆయన చేపట్టారు. గ్రామాల్లో మహిళలు హారతులు పడుతూ, డప్పులతో డాన్సులు వేస్తూ ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను ఆప్యాయంగా పలకరిస్తూ, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. జగనన్న అందించిన సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఓటర్లని అడిగి తెలుసుకున్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. వీరాంజనేయులు మాట్లాడుతూ.. చంద్రబాబుకు ఓటు వేస్తే మన పిల్లలకు అందుతున్న ప్రతి లబ్ధి నిలిచిపోతుందన్నారు. బాబుకు ఓటు వేస్తే



అన్నీ ముగింపులు, కత్తిరింపులేనని హెచ్చరించారు. ఓటు వేయడంలో ఏమాత్రం పొరపాటు జరిగినా పేద కుటుంబాలు తీవ్రంగా నష్టపోతాయన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేస్తేనే అక్క చెల్లెమ్మలకు మేలు చేసే రాజ్యం కొనసాగుతుందన్నారు. పేదల పక్షాన పోరాడుతున్న సీఎం జగనన్నకు మద్దతుగా నిలుస్తూ.. చంద్రబాబుకు ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలన్నారు. ఐదేళ్లలో జరిగిన మంచిని చూసి ప్రజలందరూ అభివృద్ధికి అండగా నిలవాలన్నారు. నియోజకవర్గంలో ఐదేళ్లలో కనిపించని టిడిపి వాళ్ళు ఎన్నికల సమయానికి ఓటు అడగడానికి వస్తున్నారని వారికి ఓటు రూపంలో గుణపాఠం చెప్పాలన్నారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎంపీ శంకర్ నారాయణ ను ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నీలం భాస్కర్,వైఎస్ఆర్ సీపీ నాయకులు ఆలూరు రమణారెడ్డి, నారాయణస్వామి,శ్రీనివాస్ రెడ్డి కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట నామినేషన్ దాఖలు



**కదిరి, మేజర్ న్యూస్ :** కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా కందికుంట వెంకటప్రసాద్ గురువారం నామి నేషన్ దాఖలు చేశారు. స్థానిక ఆర్డీఓ కార్యా లయంలో ఎన్నికల అధికారి వంశీకృష్ణకు తన నామినేషన్ పత్రాలను అందజేశారు. గతంలోని ఓ సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ఆఖరి రోజు కావడంతో మరో సెట్ నామినేషన్ వేయడం జరిగింది. అంతకుముందు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ పట్టణంలోని శ్రీమత్ ఖాద్రి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో స్వామివారి ప్రత్యేక పూజ కార్యక్రమాలను పాల్గొన్నారు. అనంతరం ఆర్డీవో కార్యాలయానికి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట చేరుకొని నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి అందజేశారు. కార్యక్రమంలో కందికుంట యశోదా దేవి, రాష్ట్ర టిడిపి కార్య నిర్వహణ కార్యదర్శి పవన్ కుమార్ రెడ్డి, నియోజకవర్గ పరిశీలకుడితోపాటు జిల్లా అధ్యక్షుడు నియోజకవర్గ పరిశీల కుడితోపాటు నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, సిపిఐ సిపిఎంతోనే అభివృద్ధి సాధ్యం..

## – కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, అభ్యర్థి డాక్టర్ సాకే శైలజనాథ్

**శింగనమల మేజర్ న్యూస్:** శింగనమల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం ఉమ్మడి అభ్యర్థి, జన సందోహం నడుమనామినేషన్ దాఖలు చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బండ్లపల్లి ప్రతాపరెడ్డి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాల్యం నారాయణస్వామి, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టీ నారాయణస్వామి, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు ఓ నల్లప్ప, లు హాజరై నామినేషన్ దాఖలు చేశారు, అనంతరం వారుమాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ కమ్యూనిస్టులతోనే సాధ్యమన్నారు. నియోజకవర్గ ప్రజలందరి కీ అందుబాటులో ఉండి ప్రజలందరి సమస్యలను పరిష్కరిస్తానన్నారు. నియోజకవర్గంలో పరిశ్రమలను తెచ్చి నిరుద్యోగాన్ని రూపుమాపుతానన్నారు, నన్ను ఆదరించి ప్రజా సమస్యలు పరిష్కారానికి గ్రామాల అభివృద్ధి జరగాలంటే హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నామినేషన్ మహోత్సవానికి



బండ్లపల్లి ప్రతాపరెడ్డి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చెన్నప్ప యాదవ్ ఓబీసీ చైర్మన్ రామ్ చరణ్ యాదవ్, నార్పల మండలసిపిఐ కార్యదర్శి గంగాధర్, మధు యాదవ్ నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ సిపిఐ సిపిఎం నాయకులు కార్యకర్తలు అభిమానులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రేగడి కొత్తూరు, వడియంపేటలో పోలీస్ కవాతు

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని రేగడి కొత్తూరు, వడియం పేట గ్రామా లలో పోలీసులు గురువారం కేంద్ర సాయుధ బలగాలచే ఫ్లాగ్ మార్చ్, గ్రామసభలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు బుక్కరాయ సముద్రం సి.ఐ వెంకటేశులు ఆధ్వర్యంలో కొన సాగిన ఫ్లాగ్ మార్చ్ ప్రజల్లో భరోసా నింపింది. స్వేచ్ఛాయుత వాతావరణం కల్పిస్తాం నిర్భయంగా ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల వేళ ప్రశాంతంగా ఉండాలని... గొడవలు, అల్లర్లు జోలికెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దని సి.ఐ సూచించారు. ఎన్నికల నియమ నిబంధనలు అందరూ పక్కాగా పాటించాలని కోరారు.



# కేరమ్మ దేవాలయానికి పదివేల రూపాయలు విరాళం

## నూతన దేవాలయానికి విరాళమందించిన మొండి మల్లికార్జున కుటుంబ సభ్యులు



**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** కేరమ్మ దేవాలయానికి పదివేల రూపాయలు మొండి మల్లికార్జున, అతని సోదరుడు ప్రముఖ న్యాయవాది మొండి నాగరాజు దేవాలయ నిర్మాణానికి విరాళం అందించారు. మండల పరిధిలోని సోమలాపురం గ్రామంలో అంబేద్కర్ కాలనీలో కేరమ్మ దేవాలయం నూతన నిర్మాణం కొరకు అదే గ్రామానికి చెందిన టిడిపి నాయకులు, ఎంపీటీసీ మొండి మల్లికార్జున, ఆయన సోదరుడు ప్రముఖ న్యాయవాది మొండి నాగరాజు దేవాలయ నిర్మాణం కొరకు పదివేల రూపాయలు విరాళం అందించి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మొండి మల్లికార్జున మాట్లాడుతూ మా స్వగ్రామంలో కులాలకు మతాలకు అతీతంగా పార్టీలను పక్కనపెట్టి ప్రతి ఒక్కరు దేవాలయ అభివృద్ధికి పాటుపడాలని ఆ గ్రామ ప్రజలకు కోరారు. మా గ్రామంలో ప్రజలకు రైతులకు మతాలకు అతీతంగా ఎల్లవేళలా సేవా దృక్పథంతో మొండి కుటుంబం నిత్యం ప్రజా సేవలో ఉందన్నారు. రాబోయే రోజుల్లో ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు మా కుటుంబం చేపట్టడానికి ముందుంటుందని ఆయన అన్నారు. అనంతరం అంబేద్కర్ కాలనీవాసులు నూతన నిర్మాణానికి పదివేల రూపాయలు అందించిన మొండి కుటుంబ సభ్యులకు సన్మానం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు.

# అమిలినేని సురేంద్రబాబుకు మాదిగ, దండోరా తరపున సహకారం అందిస్తూ గెలుపునకు కృషి చేస్తాం

## మందకృష్ణ మాదిగ వర్గీయుల సందేశం



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం నియోజకవర్గంలో టిడిపి ఉమ్మడి పార్టీ అభ్యర్థి ఆమెలి నేనే సురేంద్రబాబు కు మద్దతుగా మా ఎంఆర్పిఎస్ ప్రియతమ నాయకుడు మందకృష్ణ పిలుపుమేరకు ఉమ్మడి పార్టీ అభ్యర్థిగా కళ్యాణదుర్గంలో అమిలినేని సురేంద్ర బాబుకు కళ్యాణదుర్గం ఎమ్మార్పీఎస్ నాయకత్వ దూరంలో సురేంద్రబాబుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ తమ వంతుగా మాదిగ దండోరా తరపున తమ నాయకత్వంలో సురేంద్రబాబును గెలిపించే విధంగా కృషి చేస్తామని, గురువారం తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి సురేంద్రబాబు నామినేషన్ కార్యక్రమంలో భాగంగా ఎమ్మార్పీఎస్ నాయకులు విశేషంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ నాయకుడు మందకృష్ణ పిలుపుమేరకు ఉమ్మడి అభ్యర్థికి కృషి చేసే విధంగా తమ మాదిగ జాతిని అందరిని కూడా పెట్టుకుని ఉమ్మడి పార్టీ అభ్యర్థిని గెలిపించే విధంగా తమ వంతుగా కృషి చేస్తామని నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న అమిలి నేనే సురేంద్రబాబుకు మాదిగ దండోరా నాయకత్వంలో కళ్యాణదుర్గం పట్టణంలోని టీసర్కిల్ కోడెళ్ళు ఘనంగా స్వాగతం పలికారు. మా జాతీయ నాయకుడు మందకృష్ణ పిలుపుమేరకు ఉమ్మడి పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు మనమందరం సమిష్టిగా కృషి చేద్దామనే విధంగా సంకేతాలు ఇవ్వడంతో కళ్యాణదుర్గంలోని మందకృష్ణ నాయకత్వంలో దళిత జాతులందరూ మీ గెలుపుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు తెలియజేశారు.

# మలేరియా దినోత్సవ ర్యాలీ



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ప్రపంచ మలేరియా దినోత్సవంను పురస్కరించుకొని ఎల్లనూరు మండలం తిమ్మంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు డాక్టర్ ఆర్. కీర్తన, డాక్టర్ సాయి నాగశ్రీ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కీర్తన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెల 25 వ తేదీ ప్రపంచ మలేరియా దినోత్సవం నిర్వహించడం జరుగుతుం దన్నారు.దోమలు కుట్టడం ద్వారా ముఖ్యంగా మలేరియా డెంగ్యూ చికెన్ గునియా, మెదడువాపు బోదకాలు వంటి వ్యాదులు రావడం జరుగుతుందని, ఈ వ్యాధుల నివారణ కొరకు ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుని మురికి నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు.పాత టైర్లు కాలి కొబ్బరి చిప్పలు, పాత కూలర్లు లేకుండా చూసుకోవడం ప్రతి శుక్రవారం ఫ్రైడే ఫ్రైడే పాటించడం, రాత్రి వేళల్లో దోమతెరలు తప్పకుండా వాడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో లో సిహెచ్ఓ లక్ష్మి నారాయణమ్మ, పీహెచ్ఎన్ దీనకుమారి, హెల్త్ సూపర్వైజర్ ఎస్. రాము, ఫార్మసిస్ట్ బాబురావు, ల్యాబ్ టెక్నీషియన్ హరికృష్ణ, హెల్త్ అసిస్టెంట్ ప్రతాపరెడ్డి, స్టాఫ్ నర్సెస్, ఎం.ఎల్.హెచ్.పీలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెట్టు గోవిందరెడ్డి నామినేషన్‌కు భారీగా తరలివచ్చిన వైసిపి నాయకులు

## వన్నూరు స్వామి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో తరలివచ్చిన మండల ప్రజలు



**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** రాయదుర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి నామినేషన్ కు డి హీరేహాళ్ మండలంలోని వైయస్సార్సీపి కార్యకర్తలు, ప్రజలు, మెట్టు గోవిందరెడ్డి అభిమానులు భారీగా నామినేషన్ కార్యక్రమానికి తరలివచ్చారు. మండల కన్వీనర్ వన్నూరు స్వామి ఆధ్వర్యంలో డి హిరెహాల్ కేంద్రం నుండి రాయదుర్గం వరకు భారీ వాహనాలతో ర్యాలీ గా నామినేషన్ కార్యక్రమానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ వన్నూరు స్వామి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి మరింత చెందాలంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. రాయదుర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవింద్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, మండల ప్రజలు మెట్టు గెలుపుకు కథం తొక్కారన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో మండలం నుండి మెట్టు గోవింద్ రెడ్డికి అత్యధిక మెజారిటీ అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వనూరుస్వామి, గొల్ల సురేష్, ఎంపీటీసీలు, గ్రామ సర్పంచులు, వైసిపి కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# మెట్టు భారీ మెజార్టీతో గెలుపు తథ్యం

## - వైసీపీ నాయకులు పైనేటి తిమ్మప్ప చౌదరి

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాయదుర్గం అభ్యర్థిమెట్టు గోవిందరెడ్డి భారీ మెజార్టీతో గెలుపు తథ్యమని రూరల్ బ్యాంక్ అధ్యక్షులు సీనియర్ వైసీపీ నాయకులు పైనేటి తిమ్మప్ప చౌదరి అన్నారు. రాయదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి నామినేషన్ కార్యక్రమానికి కణేకల్లు మండలంలోని ఎన్.హనుమాపురం గ్రామం నుండి భారీ సంఖ్యలో వైఎస్ఆర్ సీపీ శ్రేణులు తరలి వెళ్లారు. పీఏసీఎస్ అధ్యక్షులు పైనేటి తిమ్మప్ప చౌదరి ఆధ్వర్యంలో వైఎస్సార్సీపీ కార్యకర్తలు, అభిమానులు గురువారం రాయదుర్గంకు బయలుదేరారు. ఒక బస్సుతో పాటు 5 క్రూజర్ వాహనాల్లో కార్యకర్తలు జై జగన్. జై జై జగన్. మెట్టు గోవిందరెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ ఉత్సాహంగా బయలుదేరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు హర్ష, సంతోష్, నారాయణస్వామి, వద్దే రవీంద్ర, సురేంద్ర, ఉమ్మన్న తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూరల్ బ్యాంక్ అధ్యక్షులు వైసిపి నాయకులు తిమ్మప్ప చౌదరి మాట్లాడుతూ రాయదుర్గం నియోజకవర్గ ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి ప్రభంజనం సృష్టించడం తథ్యమని కణేకల్లు పీఏసీఎస్ అధ్యక్షులు పైనేటి తిమ్మప్ప చౌదరి పేర్కొన్నారు. ఎన్నికల్లో తమ అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధిస్తారని దుర్గం కోటపై వైఎస్ఆర్సిపి జెండా ఎగరవేస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# టిడిపి నాయకుల బైక్ ర్యాలీ



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** కదిరి టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కే. పూలకుంట పంచాయ తీకి విచ్చేయడం తో మండల పరిధిలోని పాత స్టేషన్ నుండి కే.పూలకుంట వరకు మద్దతుగా బైక్ ర్యాలీ తో ఘనస్వాగతం పలికారు. జై.. కంది కుంట అంటూ నినాదాలు చేస్తూ మద్దతు ర్యాలీ నిర్వహించారు. యువ నాయకులు గుత్తా ప్రసాద్, సానే హరినాథ్ రెడ్డి.యనమల హరినాథ్ రెడ్డి, సతీష్ చౌదరి, రాం ప్రసాద్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతు న్నదినీ జనం కు మాయ మాటలు చెప్పి అధికారం లోకి వచ్చి మోసపూరిత మైన హామీలతో జనం ను మోసం చేశారని ఓటు రూపంలో తగిన బుద్ధి చెప్పాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. పార్టీ శ్రేణులు, యువ నాయకులు, అబిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నకే ఓటెయ్యండి

## వైకాపాఅభ్యర్థి ఈరలక్కప్ప,సంయుక్త కార్యదర్శి, రవిశేఖర్ రెడ్డి



**మడకశిర మేజర్ న్యూస్ :** సంక్షేమ పథకాలు పేదలకు ఏ నేత ప్రమేయం లేకుండా అర్హ త ఆధారంగా మీ ఇంటికి చేరాలంటే అది ఒక్క జగన్మో హన్ రెడ్డి వల్లనే సాధ్యమవు తుందని కావున వైకాపాకు ఓటు వేసి గెలిపించాలని వైకాపా అభ్యర్థి ఈర లక్కప్ప, సంయుక్త కార్యదర్శి రవిశేఖర్ రెడ్డి, ఓటర్లను కోరారు. గురు వారం మడకశిర పట్టణంలో ని 10,,11,వార్డులతో పాటు వద్రపాలెం గ్రామంలో కూడా ప్రచారాన్ని వైకాపాశ్రేణులు నిర్వహించారు. తొలుత పట్టణంలోని చంద్రమౌళీశ్వర దేవాలయంలో పూజలు నిర్వహించి అనంతరం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లను ఓటు అభ్యర్థిస్తూ మీ ఇంటికి మంచి జరిగి ఉంటేనే వైకాపాకుఓటు వేసి అండగా ఉండాలని వారు కోరారు. అంతేకాకుం డా వారికి అందుతున్న సంక్షేమ పథకాల ను కూడా తెలుసుకొని ఇవి యథాప్రకా రంగా కొనసాగాలంటే మీరు మరో ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డిని గెలిపించాలన్నా రు .అందుకోసం స్థానికంగా నిలబడ్డ వైకాపా అభ్యర్థి ఈరలక్కప్పను,ఎంపీ అభ్యర్థి శాంతమ్మ కు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి, నియోజ కవర్గ ఇన్చార్జి అనంతరాజు, ఒకలిగ కార్పొరేషన్ చైర్మన్ నళినిరంగేగౌడ్ ,అక్రమ్,కౌన్సిలర్లు అన్సర్, దాసప్ప, అంజన్ కుమార్ యాదవ్, రమేష్, పుట్టకామప్ప, వై బిహల్లి భరత్ కుమార్, రెడ్డి,మనోహర్ తదితర నేతలు పాల్గొన్నారు.

# 27 న మడకశిరలో జరగనున్న విస్తృత స్థాయి సమావేశానికి హాజరు కానున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

## రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవిశేఖర్ రెడ్డి



**మడకశిర మేజర్ న్యూస్ :** రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరె డ్డి రామచంద్రారెడ్డి 27న మడకశిరలో పార్టీ ఆద్వర్యం లో నిర్వహించనున్న కార్యక ర్తల విస్తృత స్థాయి సమావే శానికి హాజరుకానున్నా రని రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దాల్ మిల్ రవిశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన నివాసంలో సూర్య పత్రికతో మాట్లాడుతూ మడకశిర పట్టణంలోని మారుతి నగర్ ఈరలక్క ప్ప స్వగృహం వద్ద నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని శనివారం నిర్వహిస్తు రన్నా రు .ఈ సమావేశానికి మంత్రి పెద్దరెడ్డి తో పాటు నియోజక వర్గ పరిశీలకుడు పోకల అశోక్ కుమార్,ఎన్నికల పరిశీలకుడు ప్రసాద్ రెడ్డి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు పాల్లో నున్నారని చెప్పారు. ఈ సమావేశానికి నియోజక వర్గంలోని పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తప్పక హాజరు కావాలని కోరారు. ప్రధానంగా ఈ సమావేశంలో మంత్రి ఎన్నికల్లో విజయం సాధించే లక్ష్య సాధన దిశగా కార్యక ర్తలని కార్యోన్ముఖుల్ని చేయ డమే కాకుండా దిశా నిర్దేశం చేయనున్నారని తెలిపారు. సమావేశంకు తోలుత కుంచి టిగ ఒక్కలిగ కార్పోరేషన్ చైర్మన్ నళిని రంగేగౌడ్ స్వగృ హంలో తేనీటి విందును స్వీక రించి సమావేశం హాజరు కున్నారని చెప్పారు. సమావే శం అనంతరం సిద్దిగిరి గ్రా మంలో మాజీ ఏ డి సి సి బి ఉపాధ్యక్షుడు ఆనందం గారెడ్డి స్వగృహానికి హజరై ఎన్నికల్లో అనుసరించాల్సిన అంశాలపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు.




# పదవ తరగతి ఫలితాల్లో వెంకట్ అకాడమి విద్యార్థుల ప్రభంజనం

- 580 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచిన బి.తేజ
- 18 మంది విద్యార్థులకు 550 మార్కులకు పైగా మార్కులు
- గత ఐదు సంవత్సరాలుగా అద్భుత ఫలితాలు సాధిస్తున్న విద్యార్థులు
- హర్షం వ్యక్తం చేసిన కరస్పాడెంట్ వి.వెంకట్

**అనంతపురము సిటి మేజర్ న్యూస్ :** ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో అనంతపురము నగరంలోని వేణుగోపాల్ రోడ్డులో ఉన్న వెంకట్ అకాడమి విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. అకాడమి విద్యార్థి బి.తేజ 580 మార్కులు సాధించి టాపర్‌గా నిలవగా, సి.సునిల్ 577 మార్కులతో రెండవ స్థానంలో నిలిచాడు. మూడు, నాలుగు స్థానాల్లో ఎస్. ఆసిఫ్ (577),భార్గవి (570)లు నిలిచారు. ఈ ఏడాది అకాడమిలో 18 మంది విద్యార్థులు 550 పైగా మార్కులు సాధించారు. పదవ తరగతి విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించడంపై వెంకట్ అకాడమి కరస్పాడెంట్ వి.వెంకట్ హర్షం వ్యక్తం చేశారు. ఇంతటి అద్భుత ఫలితాలు రావడానికి మా ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులే కృషే ప్రధానకారణమని కొనియాడారు. జిల్లాలోనే మా అకాడమి విద్యార్థులు గత ఐదు సంవత్సరాలుగా పదవ తరగతిలో అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు. విద్యార్థులను ప్రణాళిబద్ధంగా చదివించి అత్యుత్తమ మార్కులు తెచ్చుకునే విధంగా తీర్చిదిద్దడమే మా అకాడమి ప్రత్యేకత అని వెంకట్ తెలియజేశారు.

# రైలు కిందపడి యువకుడు ఆత్మహత్య

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని పిటిసి క్రీడా మైదానం సమీపంలో ఉన్న రైల్వే ట్రాక్ పై గుర్తు తెలియని యువకుడు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. రైలు కింద పడి యువకుడు మృతి చెందిన విషయాన్ని స్థానికులు రైల్వే పోలీసులకు అందజేశారు. యువకుడు 25 నుంచి 30 ఏళ్ల లోపు ఉన్నట్లు వారు గుర్తించారు. అనుమానాస్పద గుర్తు తెలియని వ్యక్తి మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు.



# ఎన్డీఏ కూటమితోనే..దళితులకు రక్ష -గుడిసె దేవానంద్

ముదిగుబ్బ, మేజర్ న్యూస్: వైకాపా పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా దళితులపై దాడులు దౌర్జన్యాలు నిత్య కృత్యమయాయని, రాజ్యాంగబద్ధంగా దళితుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధులు దారి మళ్లించారని, కాలనీ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు పరిష్కారం గురించి అడిగే స్వేచ్ఛ లేకుండా చేశారని, దళితుల హక్కులు సాధించాలన్న నిర్భయంగా స్వేచ్ఛగా వారి సమ స్యలు అభివృద్ధి గురించి నేరుగా అధికా రులకు, ప్రభుత్వానికి తెలియజేసే పరిస్థితి నెలకొనాలన్నా ప్రస్తుత ఎన్నికలలో ఎన్డీఏ కూటమి విజయంతోనే సాధ్యమని దళిత లందరూ ఐక్యంగా కూటమికి అండగా నిలవాలని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్య క్షులు గుడిసే దేవా నంద్ బుధవారం మం డల పరిధిలోని పలు గ్రామాల కాలనీలలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో పేర్కొన్నారు, వెను కబడ్డ వర్గాలు దళి తులు రామ ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా పరిష్క రించుకోలేని పరిస్థితి నెలకొని ఉందన్నారు. ప్రతి పనికి ప్రభుత్వ సంక్షేమ పథకాల మం జూరు కోసం అధికా రపక్ష నాయకులను ఆచరించాల్సిన పరిస్థితి ఉందన్నారు. సామాన్యుడు సైతం ప్రభుత్వ సేవలు నేరుగా పొందాలన్నా సమాజంలో గౌరవ ప్రదంగా జీవించాలన్న ఎన్డీఏ కూటమి తరపు న హిందూపురం పార్లమెంటు స్థానానికి టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పార్థసారధికి, ధర్మవరం నియో జకవర్గ కూటమి బిజెపి అభ్యర్థి సత్యకుమార్ కు అఖండ మెజా రిటీతో చట్టసభకు పంపాలన్నారు. స్వతంత్ర దేశంలో నేటికీ వెనుకబడిన వర్గాల వారు తమ సమస్యల గలాన్ని వినిపించలేని పరిస్థితి నెలకొని ఉందన్నారు. దళితులు వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకా లను వివరించారు. ఎన్డీఏ కూటమి అధి కారంలోకి రాగానే అమలు చేసే సంక్షేమ పథకాలను తెలియ జేశారు. కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో చంద్రబాబు ఆధ్వర్యంలోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి సాధిస్తా యని తెలిపారు. బడుగు,బలహీన వర్గాలకు రక్షణ, సామాజిక రాజకీయ ఆర్థిక రంగాలలో వారి అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్య మన్నారు. మండల పరిధిలోని ముక్తాపురం దొరిగల్లు ,నాగల గు బ్బల తదితర గ్రామా లలోని కాలనీలలో విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి శాంత కుమార్, జిల్లా అధ్యక్షులు ఆనంద్, నాగేంద్ర, ఓబిసి జిల్లా అధ్యక్షులు గంగాద్రి, గురు స్వామి, చంద్ర శేఖర్, మాజీ సర్పంచ్ గోపీనాయక్, బాలాజీ నాయక్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొ న్నారు.

# కె.పూలకుంటలో ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంటకు బ్రహ్మరథం

**- హుషారుగా ఎన్నికల ప్రచారం - ఘనస్వాగతం పలికిన పార్టీ శ్రేణులు**

నల్లచెరువు, మేజర్ న్యూస్ : కదిరి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ ఎన్నికల ప్రచా రంలో దూసుకెళు తున్నారు. గురువారం టిడిపి శ్రేణులతో కలిసి హుషారు హుషారుగా ఎన్నికల ప్రచారం చేపడుతున్నడంతో ప్రజల సైతం స్వచ్ఛం దంగా తరలివచ్చి మద్దతు తెలుపు తున్నారు. మండల పరిధిలోని కే . పూల కుంటగ్రామ పంచాయతీ పరిధిలో కందికుంట వెంకటప్రసాద్ ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటా తిరుగుతూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిం చారు. చంద్రబాబు తోనే రాష్ట్రానికి మంచి భవిష్యత్తు ఉంటుందని ప్రజలకు తెలు పుతూ ముందుకు సాగుతున్నారు. సూపర్ సిక్స్ పథకా లకు సంబంధించిన కర్రపత్రికలను ప్రజలకు అందజేస్తూ ఎన్డీఏ కూటమి అధికారం చేపట్టిన తర్వాత చేపట్టబోయే సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమా లను పూర్తిస్థాయిలో వివరిస్తున్నారు. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో నష్టపోయామని ఆయా గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కందికుంటను అఖండ మెజార్టీతో గెలిపిస్తామని భరోసా కల్పించారు. ప్రజల మెచ్చిన నాయకుడు కందికుంట వెంకటప్ర సాద్ అని కదిరి అభివృద్ధి కందికుంట తోనే సాధ్యమని ఆయా గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడు తూ వైసీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బం దులు ఎదుర్కొన్నారని, అన్ని వర్గాలు జగన్ బాధితులేనని ఆరోపించారు. గంపెడ హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన తర్వాత ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన ఘనత జగన్‌కే దక్కుతుం దన్నారు. మరోసారి మోసం చేయడానికి ప్రజల్లోకి వస్తున్నారని జాగ్రత్తగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. పరిశ్రమలు తీసుకొచ్చి



ఉపాధి కల్పించే బాధ్యత చూసుకుంటానని ఈ సందర్భంగా ఆయన భరోసా కల్పించారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. మండల కన్వీనర్ రాజశే ఖర్, మాజీ కన్వీనర్ దాదేం వెంకట శివారెడ్డి, సర్పంచులు జొన్న హర్షవర్ధన్ నాయుడు, నాగరాజు, మాజీ ఎంపీపీ మాబుసాబ్, సింగల్ విండో మాజీ ప్రెసిడెంట్ అంజినప్ప, నాసు నరసింహులు, మాజీ వైస్ ఎంపీపీలు రామ మోహన్, జయరాం రెడ్డి, యువ నాయకుల సానే హరినాథ్ రెడ్డి, యనమల హరినాథ్ రెడ్డి, రాం ప్రసాద్, గుత్తా ప్రసాద్, మిట్టపల్లి నీలకంట రెడ్డి, కిరణ్ నాయుడు, లక్ష్మీపతి నాయుడు, సతీష్ చౌదరి, రమేష్ నాయుడు, బేకరి నాగరాజు, ఆనంద్, తిరుపాల్, కుమార్, గిలిట్ వెంకట రమణ, గంగులప్ప, ఆదెప్ప, ఇమామ్ ఖాసీం, తిమ్మయ్య, మహమ్మద్, ఇంతి యాజ్, మునాఫ్, అంజి, కిష్టప్ప, అమీర్ జాన్, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హిందూపురం అసెంబ్లీ అభ్యర్థి ఇనాయతుల్ల నామినేషన్

**హిందూపురం మేజర్ న్యూస్:** ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ హిందూపురం అసెంబ్లీ అభ్యర్థిగా ఇనాయితుల్ల గురువారం నాడు నామినేషన్ దాఖలు చేశారు. పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయం నుండి కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి ధర్మపురం, బాలాజీ సర్కిల్, అంబేద్కర్ సర్కిల్ మీదుగా ర్యాలీ నిర్వహించి అనంతరం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల అధికారి, సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్ కు నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఈసందర్భంగా కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి ఇనాయతుల్ల మాట్లాడుతూ స్థానిక నివాసి అయిన తనను ఈసారి ఎన్నికల్లో గెలిపించాలని, హస్తం గుర్తుకు ఓటు వేసి ప్రజలు ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇండియా కూటమి దేశవ్యాప్తంగా బలపడుతున్నదని ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు ఇండియా కూటమి అభ్యర్థుల మధ్య జరిగే ఈ ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలంటే కేవలం ఇండియా కూటమితోనే సాధ్యమని మానవసేవే మాధవ సేవ అంటూ హిందూపురం నియోజకవర్గంలో ఉచిత వివాహాలు సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల ఆదరాభిమానాన్ని గెలుచుకున్న అభ్యర్థి కేవలం ఇనాయతుల్లా మాత్రమేనని ఇతర అభ్యర్థులు టూరిస్టుల వస్తు తర్వాత హిందూపురం నియోజకవర్గ ప్రజలకు కనపడకుండా పోతారని తనను కలవడానికి ప్రజలు నిత్యం రావచ్చని తాను హిందూపురం లోనే ఉంటానని ఈసారి ఎన్నికలలో లోకల్ అభ్యర్థిని చూసి ఓటు వేయాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. అనంతరం సిపిఐ హిందూపురం కార్యదర్శి కనిసెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ



నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజా నాయకుడు ప్రజాసేవలో పరితపించే వ్యక్తి ఇనాయితుల్లా అలాంటి వ్యక్తికి ఎన్నికలలో ప్రజలు ఓట్లు వేసి గెలిపించాలని నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ కిరణ్, ఇన్సాఫ్ నాయకుడు దాదాపీర్, కాంగ్రెస్ బీ బ్లాక్ అధ్యక్షులు రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి కలీం, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి,సిపిఐ సహాయ కార్యదర్శి ఇస్మాయిల్, లేపాక్షి మండల కార్యదర్శి శివప్ప,సిపిఐ నాయకులు బాబు,మారుతి రెడ్డి, కృష్ణ,చలపతి, జబీ, సమీవుల్లా, బాబా, జియా,నౌషద్, గౌతమ్ ఏఐఎస్ఎఫ్ నరసింహమూర్తి, పెద్ద సంఖ్యలో సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నరు. సిపిఎం నాయకులు ప్రవీణ్ కుమార్, లక్ష్మీనారాయణ, వెంకటేష్, రామచంద్ర, రాజగోపాల్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ హనుమంత రాయుడు,హిందూపూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అంజి తదితరులు పాల్గొన్నారు.

# ఇండిపెండెంట్ అభ్యర్థిగా డి.రవిరాజ్ నామినేషన్

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే స్థానానికి ఇండిపెండెంట్ అభ్యర్థిగా డి.రవిరాజ్ నామినేషన్ దాఖలు చేశారు. గురువారం ఆయన తన మద్దతుదారులతో కలిసి శింగనమలలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు నామినేషన్ పత్రాలను అందచేశారు. అనంతరం రవిరాజ్ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గమైన శింగనమలలో అత్యధికంగా మాదిగలు ఉన్నప్పటికి వారికి సరైన న్యాయం జరగడం లేదన్నారు. ఈ నియోజకవర్గంలో ఏ రాజకీయ పార్టీ అభ్యర్థి గెలిచిన అగ్రవర్ణాల చేతుల్లో కీలుబొమ్మగా మారి మాదిగలకు అన్యాయం చేస్తున్నారని తెలిపారు. తాను సామాన్య మాదిగ రైతు కుటుంబానికి చెందిన వ్యక్తిని, తన అభ్యర్థిత్వాన్ని బలపరిచి శింగనమల నియోజకవర్గ



ప్రజలు గెలిపిస్తే నిత్యం ప్రజలకు అందుబాటులో సేవకుడిగా పనిచేస్తానని రవిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దతుదారులు విశ్వనాథ్, గోపాల్, నాగరాజు, ఓబులేసు,బాబు, ఆంజినేయులు, పెద్దన్న,దివాకర్, నరేంద్ర, నల్లప్ప తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల వేళ ప్రశాంతంగా ఉండండి...

### - అనంతపురం డీఎస్పీ జి.వీరరాఘవరెడ్డి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఎన్నికల వేళ ప్రశాంతంగా ఉండాలని, గొడవలు జోలికెళ్లవద్దని అనంతపురం డీఎస్పీ జి.వీరరాఘవరెడ్డి సూచించారు. గురువారం జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు క్రిటికల్ ప్రాంతమైన స్థానిక ఎన్టీఆర్ కాలనీలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కు వినియోగించు కోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నియమ నిబంధనలు అందరూ పక్కాగా పాటించాలని కోరారు. అనంతరం వాహనాల తనిఖీలు నిర్వహిం చారు. లిక్కర్, డబ్బు అక్రమంగా తరలించకుండా క్షుణ్ణంగా వాహనాలను చెక్ చేశారు. ఒన్ టౌన్ సి.ఐ రెడ్డెప్ప , స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

## అశ్వ వాహనంపై ఊరేగిన కోదండరామస్వామి...



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం మొదటి రోడ్డు కాశి విశ్వేశ్వర కోదండ రామాలయంలో సీతారాముల బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా గురువారం సాయంత్రం సుగంధ పుష్పాలు, నయన మనోహర అలంకరణలో అశ్వ వాహనంపై ఊరేగుతూ.. భక్తజనులకు దర్శన భాగ్యం కల్పించారు. కార్యక్రమంలో ఆలయ రుత్వికులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో వ్యక్తి మృతి..



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరం లోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం ఉదయం మృతి చెందాడు. ఈ నెల 23న చికిత్స నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చేరారు. అతనిని ఆసుపత్రి లోని ఎం ఎం వార్డు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కుటుంబ సభ్యులు బంధువులు తగిన ఆధారాలతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ ను సంప్రదిస్తే మృతదేహాన్ని అప్పగించడం జరుగుతుందన్నారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవంపై మహార్యాలీ

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ప్రపంచ మలేరియా దినోత్సవము ను పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అనంతపురం ఆర్ట్స్ కళాశాల నుండి సప్తగిరి సర్కిల్ వరకు అవగాహనా ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ మహా ర్యాలీ ని జిల్లా పరిషత్ ముఖ్య ప్రణాళిక అధికా రిణి మైఖోమ్ నిదియా దేవి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో మలేరియా ప్రభావిత ప్రాంతాలను సమస్యాత్మక ప్రాంతాలుగా పరిగణించి



గతంలో ఎన్నడూ లేని విధంగా అన్ని ప్రభుత్వ శాఖల సహకారంతో, సమ న్వయంతో ఆరోగ్య సిబ్బంది ముందస్తు వ్యాధి నివారణ చర్యలు చేపట్టాలని తెలియ జేశారు. జిల్లా వైద్య , ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ భ్రమరాంబికా దేవి మాట్లాడుతూ దోమల వల్ల వచ్చే మలేరియా , డెంగీ వ్యాధుల నివారణకు సంబంధించి ఆరోగ్య సిబ్బంది ప్రతి శు క్రవారం నిర్వ హించే ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి దోమలు పెరిగే ప్రదేశాలను, పరిసరాల పరిశుభ్రతను గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లా మలేరియా నివారణ అధికారి ఓబులు మాట్లాడుతూ ప్రతి శుక్రవారం నీటి నిల్వలను శుభ్రపర చుకోవడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, దోమలు కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా మలేరియా వ్యాధి బారిన పడకుండా నివారించు కోవచ్చునని తెలిపారు. ఈ అవగాహన ర్యాలీ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ సుజాత, టిబి ఎయిడ్స్ నియంత్రణ అధికారిణి డాక్టర్ అనుపమ జేమ్స్, జిల్లాఇమ్యునైజషన్ అధికారి డాక్టర్ యుగంధర్, జిల్లా ఎన్ హెచ్ ఎం అధికారి డాక్టర్ రవి శంకర్, ఎన్ సి డి సి డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ నారాయణస్వామి, జిల్లా మాస్ మీడియా అధికారి ఉమాపతి, సహాయ మలేరియా అధికారి సత్యనారాయణ, డిప్యూటీ హెచ్ ఈవో గంగాధర్, అనంతపురం మలేరియా సబ్ యూనిట్ అధికారి మద్దయ్య, విస్తరణ అధికారి గిరిధర్ రెడ్డి, రమేష్,సూపర్వైజర్లు నూర్ భాషా, శ్రీధర్ మూర్తి, రమేష్, రాఘవేంద్ర రెడ్డి, లోకేశ్వర్ రెడ్డి, మునిసి పల్ కార్యాలయ ఏ ఎస్ ఓ ప్రవీణ్, అనం తపురం వార్డు సచివాలయ ఆరోగ్య కార్య దర్శులు, ఆశా కార్యకర్తలు, నగరంలోని వివిధ నర్సింగ్ కళాశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ద్రోహి జగన్

### - మాజీ ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్



హిందూపురం మేజర్ న్యూస్: రాష్ట్రంలో ఐదేళ్లుగా పరిపాలించిన జగన్ కార్పొరేషన్ల పేరుతో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు తీవ్ర ద్రోహం చేశారని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ మహమ్మద్ ఇక్బాల్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇక్బాల్ వైసీపీని వీడి టిడిపిలో చేరిన తర్వాత మొదటిసారిగా హిందూపురం పట్టణంలోని వివిధ వార్డులలో మైనార్టీ సోదరులను ఆత్మీయ సమ్మేళన జరిపిన సందర్భంగా విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ శ్రీకాకుళం నుంచి హిందూపురం వరకు ప్రజల నాడి తెలుసుకున్న. రాష్ట్రంలో 140 నుంచి 150 సీట్లు మధ్యలో తెలుగుదేశం పార్టీ ఎన్డీ ఏ కూటమి ప్రభుత్వం ఏర్పడుతుంది. మనందరి బాలయ్య అఖండ మెజార్టీతో హ్యాట్రిక్ కొట్టబోతున్నాడు.రాష్ట్రంలోనే 2,3 స్థానంలో బాలయ్య మెజార్టీలో ఉంటుందన్నారు. వైఎస్ఆర్సిపి పాలనతో రాష్ట్ర ప్రజల విసిగిపోయారు. రాష్ట్రమంతా తెలుగుదేశం పార్టీ కూటమి ఏర్పాటు ఒక ప్రభంజనం. మోసపూరిత ప్రభుత్వం ఇసుక దోపిడీ నాశరకం స్పిరిట్ ప్రజల ప్రాణాలతో చెలగాట మాడిన వైసిపి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారు. 20 రూపాయల స్పిరిట్ 220 నుంచి 300 వరకు దగా చేసింది వైసిపి ప్రభుత్వం. స్కాములు చేసే ఈ వైసిపి ప్రభుత్వాన్ని దించి,మంచి పరిపాలన అందించే చంద్రబాబు నాయుడు కూటమిని పీఠం ఎక్కించబోతున్నారు అని పేర్కొన్నారు. బీసీలకు ఎస్సీలకు ఎస్టీలకు మైనార్టీలకు నామం మాత్రం పదవులే కానీ వారి కమ్యూనిటీకి ఏ అవసరాలు ఉన్నాయని వారితో ఒక్కరోజు కూడా కనుక్కున్న పాపాన పోలేదని ఆయన ఏక చక్రాతిపత్యాన్ని తెలుతున్నాడని ఎవరి మనోభావాలు ఆయనకు పట్టవని, ప్రజలు దగ్గర్లోనే ఇంటికి పంపుతారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు డి రమేష్, జేవి ఎస్ అనిల్ కుమార్,చక్రపాణి, ఆర్ఎంఎస్ షఫీ, అధిక సంఖ్యల మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై పెద్దపప్పూరు పోలీసుల దాడులు

### - 11 మంది పేకాటరాయుళ్లు అరెస్టు... రూ. 2,42,400/- నగదు స్వాధీనం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు పెద్దపప్పూరు పోలీసులు పేకాట స్థావరంపై దాడులు చేశారు. పెద్దపప్పూరు మండలం చీములవాగుపల్లి శివార్లలో కంప చెట్లలో పేకాట ఆడుతున్నట్లు ఎస్సై శరత్ చంద్రకు పక్కా సమాచారం అందింది. తాడిపత్రి డీఎస్పీ సి.ఎం గంగయ్య పర్యవేక్షణ... సి.ఐ రోషన్ పర్యవేక్షణలో ఎస్సై మరియు సిబ్బంది బృందంగా వెళ్లి దాడులు నిర్వహించారు. 11 మంది పేకాటరాయుళ్లు అరెస్టు చేసి రూ. 2,42,400/- నగదు స్వాధీనం చేసుకున్నారు.



## కాంగ్రెస్‌కు ఓటేయండి..

# మడకశిరను అభివృద్ధి చేసుకుందాం

### - ఏఐసీసీ సభ్యులు డాక్టర్ రఘువీర పిలుపు



మడకశిర మేజర్ న్యూస్ : అక్కరకు రాని,ప్రజలకు ఏమాత్రం ఉపయోగపడని, కేవలం ఓట్లు దండుకోవడానికే ప్రగల్భాలు పలికే పాలక,ప్రత్యర్థి టిడిపి పార్టీల మాటలకు మోసపో కండి అటు ప్రజలకు ప్రాంతా నికి శాశ్వత పరిష్కారాన్ని అందించే కాంగ్రెస్ పార్టీకేపట్టం కట్టాలని ఏఐసిసి సభ్యులు డాక్టర్ రఘువీరారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు.గురువారం ఆపార్టీ అభ్యర్థి సుధాకర్ జనసంద్రం నడుమ అట్టహా సంగా తన నామినేషన్ను ఎన్నికల రిటర్నింగ్ కార్యాల యంలో దాఖలు చేసుకున్నా రు.తొలుత పట్టణంలో అత్యంత ప్రాచుర్యం పొంది న దేవాలయాల్లో పూజా నిర్వహించిన అనంతరం తనకు రాజకీయ అభ్యాసం చేయించిన, ముద్దుగా మామ గా పిలుచు కొని చనువున్న ఉన్న రాజకీయ పరిణితి పొందిన మహా మేధావి ఏఐసీసీ సభ్యులు డాక్టర్ రెడ్డి వెంట రాగా వాల్మీకి విగ్రహా నికి పూల మాలలు వేసి నివా ళులర్పించి భారీ జనం సందోహంతో ర్యాలీ నిర్వ హించారు. ఈ ర్యాలీ పట్టణంలోని ప్రధాన రహదారుల మీదుగా అమలాపురం బస్టాండ్ కు చేరుకుంది. ప్రజానీ కాన్ని ఉద్దేశించి రఘువీర మాట్లాడుతూ మడకశిర ప్రాంతంలో గడచిన పది సంవత్సరాల్లో ప్రశాంతత కరువై అభివృద్ధి అటకెక్కిందని భావోద్వే గంతో పేర్కొన్నారు మడకశిర తాను పదవిలో ఉండగా చేసిన అభివృద్ధి తప్ప అప్పటినుంచి ఇప్పటివరకు ఈ ప్రాంతంలో అభివృద్ధికి నోచుకోక,వలస నివారణ లు ప్రభుత్వాలు చేపట్టకపోవడంతో ఉపాధి కోసం ఈ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులు కర్ణాటక ఇతర రాష్ట్రాల వైపు పయనం సాగించారని ఆవేదన వ్యక్తం చేశారు. దుర్భిక్షం నుండి ప్రజలను గట్టెక్కించాలంటే ఒక్క ఏకైక దిక్కు కాంగ్రెస్ పార్టీ అని ఆయన గంటాప థంగా పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే మడకశిర ప్రాంతాన్ని పూర్వ వైభవాన్ని తీసుకురావడంతో పాటు గాడి తప్పిన పాలన వ్యవస్థ, అభివృద్ధి,కుటిల రాజకీయా లను చక్కదిద్దాలంటే ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమ వు తుందని,ఈ నేపథ్యంలోని మన మడకశిర అన్న నినాదంతో ప్రజల ముందుకు వచ్చానని ఈ విషయాన్ని గుర్తించి జరగబోయే ఎన్నికల్లో అభ్యర్థి సుధాకర్ను అఖండ మెజార్టీతో గెలిపించాలని పార్టీ శ్రేణులకు సూచించారు.సమావేశంలో పట్టణ, గ్రామీణ, మండలాల, కన్వీనర్లుబాబు ,మంజునాథ్,గౌడప్ప,నాగరాజు,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు గంగులవారిపాలెం ప్రభాకర్ రెడ్డి,భచ్చలయ్యపాలెం నరసింహమూర్తి,నియోజకవర్గ పరిధిలోని పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

